వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక






హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 30 | ఎడిటర్ : తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి | జూలై 2024 | వెల : రూ 10/-




# వీరా బైరాన్ పల్లి చరిత్ర



దేశం స్వాంతంత్ర్యం పొందింది. నిజాం ప్రాంతాన్ని పరిపాలిస్తున్న ఏడో నిజాం హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్‌లో కలపడానికి నిరాకరించాడు. తనని స్వతంత్ర రాజుగా ప్రకటించుకుని పాలన కొనసాగించాడు. ఓవైపు దేశం స్వేచ్ఛ వాయువులు పీల్చుకుంటున్న సందర్భంలో ఇక్కడి ప్రజల్లో స్వేచ్ఛాకాంక్ష పెరగిపోయింది. ఇదే సమయంలో మరింత నిరంకుశంగా వ్యవహరించాడు నాటి నిజాం రాజు. దీనికి తోడు నిజాం సైన్నికాధికారి కాశీం రజ్వి వ్యక్తిగత సైన్యం రజాకార్ల అరాచకాలు పెచ్చిమీరి పోయాయి. ప్రజల ఆస్తులతో పాటు మానప్రాణాలను దోచుకుంటున్నారు. ప్రశ్నిస్తే ప్రాణాలు తీసే పరిస్థితులు నెలకొన్నాయి. గ్రామాల్లోకి రాజకారులు వస్తున్నారంటే గ్రామాలన్నీ నెలకొన్నాయి. గ్రామాల్లోకి రాజకారులు వస్తున్నారంటే గ్రామాలన్నీ భయంతో బిక్కుబిక్కుమంటూ తలదాచుకొనేవి. ఇలాంటి పరిస్థితుల్లో నిజాంకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం మొదలైంది. సాయుధ పోరాటానికినాయకత్వం వహించిన కమ్యునిస్టు పార్టీ... పల్లెల్లో గ్రామ రక్షక దళాలు ఏర్పాటు చేసింది. చురకైన యువకులకు ఆయుధ శిక్షణ ఇచ్చి వారిని సాయుధులుగా మార్చింది ఆయుధాలు పట్టిన రైతులు, కూలీలు, బడుగు బలహీనులు ప్రాణాలకు తెగించి పోరాడారు. ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం సిద్దిపేట జిల్లా ధూళిమిట్ట మండలంలోని బైరాన్‌పల్లిలోనూ బలమైన గ్రామ రక్షక దళం ఏర్పడింది. రజాకార్ల నుంచి తమ గ్రామాన్ని రక్షించుకోవాలన్న లక్ష్యంతో బైరాన్‌పల్లి గ్రామస్థులంతా ఐక్యమయ్యారు. శుత్రువులపై దాడి చేయడానికి గ్రామంలో శిథిలావస్థలో ఉన్న కోట బుర్జును పునర్ నిర్మాణం చేసుకున్నారు. నాటు తుపాకులు, మందు గుండు సామగ్రీ సమకూర్చుకున్నారు. ఓసారి లింగాపూర్ గ్రామానికి వచ్చిన రజాకార్లపై బైరాన్ పల్లిగ్రామ రక్షక దళం దాడి కూడా చేసింది.తమపై దాడి చేసిన బైరాన్‌పల్లిపై ఓ కన్నేసి ఉంచారు రజకారులు. తీవ్ర కోపంతో ఉన్నవారు ఎలాగైనా కక్ష తీర్చుకోవాలని అనుకున్నారు. ఓసారి దాడి చేయగా... బైరాన్ పల్లి గ్రామ రక్షక దళంతిప్పికొట్టింది. ఈ ఘటనలో 20 మంది రజాకార్లు ప్రాణాలు కోల్పోయారు. రెండోసారి దాడి చేసిన రజాకార్లు గ్రామంలో అడుగు పెట్టలేకపోయారు.దీంతో కాసీం రజ్వీ పర్యవేక్షణలో 3వసారి దాడికి సిద్ధం చేసుకున్నారు. 500 మందికి పైగా నిజాం సైనికులు, రజాకార్లుఆయుధాలు, ఫిరంగులతో ఆగస్టు 27వ తేదీ 1948 రోజు తెల్లవారుజామున గ్రామంపై మెరుపుదాడి చేశారు. ఫిరంగులతో దాడి చేశారు.ఈ దాడిలో బుర్జులోని ఓ గదిలో నిల్వ చేసుకున్న మందుగుండు సామగ్రీ పేలిపోవడంతో పాటు.. దానిపై నుంచి దాడి చేస్తున్న గ్రామ రక్షక సభ్యులు చనిపోయారు.దీంతో గ్రామం బైరాన్‌పల్లిని తమ అధీనంలోకి తీసుకున్నారు. అక్కడి ప్రజల రక్తాన్ని ఎరులై పారించారు. 90 మందికి పైగా యువకులనుచిత్రహింసలు పెట్టి కాల్చి చంపారు. మహిళలను వివస్త్రలను చేసి బతుకమ్మలు ఆడించారు. వారిపై అత్యాచారాలు చేశారు ఈ ఘటనల్లో 118 మందికిపైగా మృతిచెందినట్లు చరిత్ర చెబుతోంది. ఈ నరమేధం నాటి భారత ప్రభుత్వం దృష్టికి వెళ్లడంతో నిజాం సంస్థానాన్ని స్వాధీనం చేసుకునే చర్యలు మొదలయ్యాయి. ఆ తర్వాత 21 రోజుల్లో.. అంటే సెప్టెంబర్ 17 నాటికి హైదరాబాద్ సంస్థానం ఇండియన్ యూనియన్‌లో విలీనమైంది. ఆపరేషన్ పోలో పేరుతో భారత సైన్యాల దాడికి నిజాం సర్కార్ చేతులెత్తిసింది. దీంతో నిజాం చేతుల్లో ఉన్న హైదరాబాద్ సంస్థానంలోని ప్రజలు విముక్తి పొందారు. నాటి నుంచి బైరాన్‌పల్లి.. వీర బైరాన్‌పల్లి అయింది.నాటి పోరాట పటిమకు సాక్షిగా నిలిచిన గ్రామంలోని బుర్జు శిథిలావస్థకు చేరుకుంది. సంస్మరణ దినం సందర్భంగా నాడు అసువులు బాసిన 118 మంది అమరుల ఆత్మశాంతి కోసం కార్యక్రమాలు కూడా చేస్తున్నారు.



## శ్రీ తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి

Retrd.JUDGE

ప్రజా స్వేచ్ఛ తెలుగు పత్రిక ఎడిటర్

వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com
# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 30 | ఎడిటర్ : తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి | జూలై 2024 | వెల : రూ 10/-



## రుణమాఫీ కోసం సర్కార్ కసరత్తు

- నిధుల సమీకరణ కోసం నానా తంటాలు
- మూడు దశల్లో ఇచ్చేలా ప్రణాళికలు

ప్రజా స్వేచ్ఛ-హైదరాబాద్,
రైతు రుణమాఫీ పథకానికి నిధుల కోసం నానా తంటాలు పడుతున్నట్లు తెలుస్తోంది. నిధుల సమీకరణ ప్రస్తు తసమయంలో చాల కష్టమైన పనిగా మారింది. గత కెసిఆర్ ప్రభుత్వం చేసిన అప్పులు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి గుదిబండగా మారింది. ఈ క్రమంలె రుణమాఫీ కష్టమైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. ఈ క్రమంలో ప్రభుత్వం అనేక మార్గాల్లో కసరత్తు -మిగతా 2 లో



## విడాకులు ఇచ్చినా భరణం ఇవ్వాల్సిందే

-ముస్లిం మహిళ కేసులో సుప్రీం కీలక తీర్పు

న్యూఢిల్లీ,
ముస్లిం మహిళలకు భరణం ఇచ్చే విషయంలో బుధవారం సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. విడాకుల తర్వాత వారు కూడా భరణానికి అర్హులని స్పష్టం చేసింది. 125 సీఆర్‌పీసీ ప్రకారం విడాకులు తీసుకున్న తన భార్యకు భరణం చెల్లించాలంటూ ఇచ్చిన ఆదేశాలను సవాలు చేస్తూ ఓ ముస్లిం వ్యక్తి సుప్రీంకోర్టులో -మిగతా 2 లో

## రహదారుల విస్తరణకు అధిక ప్రాధాన్యం



- ఎన్‌హెచ్ఏఐ అధికారులతో సమన్వయం చేసుకోవాలి
- భూసేకరణ సమస్యలు రాకుండా రైతులతో చర్చించాలి
- వీలైనంత ఎక్కువ పరిహారం ఇచ్చేలా చూడాలి
- రెండు నెలల్లో హైదరాబాద్-విజయవాడ రహదారి విస్తరణ
- ఆర్ఆర్ఆర్ బూసేకరణకు ఉన్న అడ్డంకులు తొలగించాలి
- కలెక్టర్లు, అధికారులతో సమీక్షించిన సిఎం రేవంత్ రెడ్డి


ప్రజా స్వేచ్ఛ-హైదరాబాద్,
జాతీయ రహదారులకు భూ సేకరణ విషయంలో మానవీయ కోణంలో వ్యవహరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. నిబంధనల ప్రకారం ఎంత ఎక్కువ పరిహారం వస్తుందో అంత రైతులకు దక్కేలా చూడాలని అన్నారు. తెలంగాణలో భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ఎన్ హెచ్ఏఐ పరిధిలో రహదారుల నిర్మాణానికి ఎదురవుతున్న సమస్యలపై డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహిం చారు. ప్రభుత్వం నుంచి సహకారం ఉన్నా భూ సేకరణ ఎందుకు -మిగతా 2 లో



## కాంగ్రెస్ మార్క్.. మార్పు వచ్చింది

- బల్లిపడిన టిఫిన్లు..చిట్టెలుక పడ్డ చట్నీలు
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ఎద్దేవా

ప్రజా స్వేచ్ఛ-హైదరాబాద్,
మార్పు కావాలి.. కాంగ్రెస్ రావాలి అని అన్నారని.. మొత్తానికి.. కాంగ్రెసోళ్లు వచ్చారు.. పెద్ద మార్పే తెచ్చారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఆనాటి కాంగ్రెస్ పాలనలో.. ప్రభుత్వ హాస్టళ్లలో దుస్థితి.. పురుగుల అన్నం.. నీళ్ల చారు ఉండేవన్నారు. ఈనాటి కాంగ్రెస్ పాలనలో.. ప్రభుత్వ హాస్టళ్లలో ఇంకా అధ్వాన్న పరిస్థితి ఉందన్నారు. బల్లిపడిన టిఫిన్లు, చిట్టెలుకలు తిరిగే చట్నీలు పిల్లలకు వడ్డిస్తున్నారన్నారని ఫైర్ అయ్యారు. మొన్న భువనగిరి సాంఘిక -మిగతా 2 లో



## ఫోన్ ట్యాపింగ్ కేసుపై హైకోర్టు సుమోటో విచారణ

- సంయమనం పాటించాలని మీడియాకు సూచన
- జడ్జిల పేర్లు, ఫోన్ నంబర్లు వెల్లడించవద్దని ఆదేశాలు

ప్రజా స్వేచ్ఛ-హైదరాబాద్,
ఫోన్ ట్యాపింగ్ విషయంలో సంయమనం పాటించాలని తెలంగాణ హైకోర్టు పోలీసులను ఆదేశించింది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం పలు కీలక సూచనలు చేసింది. వ్యక్తిగత జీవితాల్లోకి వెళ్లి అనవసర రాద్ధాంతం చేయొద్దని, జడ్జిలు, వారి కుటుంబ సభ్యుల పేర్లు బహిర్గతం చేయొద్దని స్పష్టం చేసింది. ఫోన్ నంబర్లు, ఫొటోలు బహిర్గతం చేయొద్దని సూచించింది. అలాగే తదుపరి విచారణను హైకోర్టు ఈనెల 23కి వాయిదా వేసింది. రాజకీయ నేతలతో పాటు జడ్జిల ఫోన్లు ట్యాప్ చేశారని పత్రికల్లో కథనాలు రావడంతో ఫోన్ ట్యాపింగ్ కేసును హైకోర్టు సుమోటోగా స్వీకరించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ కేసులో రాష్ట్ర ప్రభుత్వం కౌంటరు దాఖలు చేసింది. కేసు విచారణ జరుగుతోందని, నిందితులను అరెస్టు చేసినట్టు -మిగతా 2 లో



## తెలంగాణ డిజిపిగా జితేందర్ నియామకం

- ప్రభుత్వం ఉత్తర్వులు..వెంటనే బాధ్యతలు స్వీకరణ
- సిఎం రేవంత్‌తో మర్యాదపూర్వక భేటీ

2

## అర్హులైన వారికే రైతుభరోసా పెట్టుబడి

- వ్యవసాయ రంగాన్ని కాపాడుకునే ప్రయత్నం
- సన్న,చిన్నకారు రైతులకే చేయూత
- హామీ అమలుకే ప్రజాభిప్రాయ సేకరణ
- వెల్లడించిన మంత్రులు భట్టి, పొంగులేటి, తుమ్మల



ప్రజా స్వేచ్ఛ-ఖమ్మం,
వ్యవసాయ రంగాన్ని కాపాడుకుందామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. రైతులకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా అందజేస్తామని గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఆ హామీని అమలు చేయడం కోసం తమ ప్రజా ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని చెప్పారు. ఖమ్మం కలెక్టరేట్‌లో నిర్వహించిన రైతు భరోసా పథకం ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టనందున రాష్ట్ర ప్రభుత్వం కూడా ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ను ప్రవేశ పెట్టిందన్నారు. త్వరలోనే పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెడతామని చెప్పారు. రైతుభరోసా -మిగతా 2 లో




## తెలంగాణలో భారీగా ఐపీఎస్ అధికారుల బదిలీ

హైదరాబాద్,
తెలంగాణలో భారీగా ఐపీఎస్ అధికారుల బదిలీ జరిగింది. 15 మంది ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన అధికారుల వివరాలిలా ఉన్నాయి. లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీజీగా మహేష్ భగవత్, హోంగార్డ్స్ అడిషనల్ డీజీగా స్వాతి లక్రా,టిజిఎస్‌పి బెటాలియన్ అడిషనల్ డీజీగా సంజయ్ కుమార్ -మిగతా 2 లో

# రుణమాఫీ కోసం సర్కార్ కసరత్తు

(మొదటి తరువాయి)

చేస్తోంది. ఆగస్టు 15లోగా రుణమాఫీ పథకాన్ని అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నిధుల సేకరణపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ముఖ్యంగా ప్రతి నెలా తీసుకుంటున్న రుణాలను జాగ్రత్తగా ఖర్చు చేస్తూ, పాత అప్పుల కిస్తీలు కడుతూ ఎంతో కొంత నిధులను ఆదా చేస్తూ వచ్చింది. రాష్ట్ర ఖజానాకు వివిధ మార్గాల ద్వారా వస్తున్న ఆదాయంలోనూ కొంత మిగులుబాటు అయ్యేలా చూస్తోంది. రైతు రుణమాఫీ పథకం అమలుకు ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. అందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటోంది. ముఖ్యంగా నిధుల సేకరణకు రకరకాల ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే పలు మార్గాలను ఆలోచించి పెట్టుకుంది. వీటిపై కసరత్తు చేయాల్సిందిగా ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించింది.

అదేసమయంలో సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి ఢిల్లీ స్థాయిలోనూ ప్రయత్నాలు చేస్తున్నారు.

మార్కెట్ నుంచి సేకరించే బడ్జెట్ అప్పులను జూలై, ఆగస్టు నెలల్లో ఎక్కువ మొత్తంలో తీసుకునేందుకు అవకాశం కల్పించాలని కేంద్రాన్ని కోరుతూనే.. భూములను హామీగా పెట్టి తీసుకునే రుణాలను ఎఫ్ఆర్బీఎం పరిధిలోకి తీసుకోవద్దంటూ విజ్ఞప్తి చేస్తోంది. మరోవైపు నెలవారీగా తీసుకుంటున్న బడ్జెట్ రుణాలను ఖజానాలో జమ చేసి పెడుతోంది. ఇప్పటికే రుణమాఫీ పథకం కోసం రూ.10 వేల కోట్ల వరకు ఖజానాలో నిల్వ చేసినట్లు సమాచారం. వాస్తవానికి రుణమాఫీ కోసం రూ.31 వేల కోట్లు అవసరమవుతాయని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఇది ప్రాథమికంగా అంచనా వేసిన మొత్తం. పథకాన్ని పూర్తిగా అమలు చేసేనాటికి నిధుల మొత్తం తగ్గవచ్చన్న అభిప్రాయాలున్నాయి. ఏదేమైనాఈ ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం ఏప్రిల్‌లో రూ.4000 కోట్లు, మేలో 4000 కోట్లు, జూన్‌లో 5000 కోట్ల చొప్పున మార్కెట్ రుణాలను సేకరించింది. జూలై, ఆగస్టు నెలల్లో తీసుకునే మార్కెట్ రుణాల్లో కొన్ని నిధులను రుణమాఫీ పథకానికి మళ్లించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. జూలైలో రూ.6,500 కోట్లు, ఆగస్టులో రూ.5000 కోట్ల మేర రుణం తీసుకోవాలని ముందస్తు ప్రణాళికను నిర్దేశిరచుకుంది. ఆ 11,500 కోట్లలో ప్రభుత్వ వ్యయాలు, పాత అప్పుల కిస్తీలు పోను ఎంతో కొంత ఆదా చేయనుంది.

# రహదారుల విస్తరణకు అధిక ప్రాధాన్యం

(మొదటి తరువాయి)

ఆలస్యమవుతోందని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. భూములకు ప్రభుత్వ రిజిస్ట్రేషన్ ధరలు తక్కువ ఉండడం, మార్కెట్ ధరలు ఎక్కువగా ఉండడంతో భూములు ఇచ్చేందుకు రైతులు ముందుకు రావడం లేదని కలెక్టర్లు తెలిపారు. స్పందించిన ముఖ్యమంత్రి తరతరాలుగా వస్తున్న భూములను రైతులు శాశ్వతంగా కోల్పోతున్నారనే విషయాన్ని గుర్తించాలన్నారు. కలెక్టర్లు రైతులను పిలిచి మాట్లాడి వారిని ఒప్పించాలని సూచించారు. రీజినల్ రింగు రోడ్డు ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం, ఉత్తర భాగం వేర్వురుగా చూడొద్దని, ఆ రెండింటికి కలిపి ఒకే నెంబర్ కేటాయించాలని జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కోరగా, ఆయన సూత్రప్రాయంగా ఆమోదం తెలిపినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఆ ప్రక్రియకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం, ఎన్ హెచ్ఏఐ మధ్య త్రైపాక్షిక ఒప్పందం కుదుర్చుకోవాల్సి ఉంటుందని అధికారులు చెప్పారు. వెంటనే దానిని పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలో భూ సేకరణలో ఉన్న ఆటంకాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. అలైన్ మెంట్ విషయంలో పొరపడి కొందరు రైతులు కోర్టును ఆశ్రయించారని, దాంతో హైకోర్టు స్టే ఇచ్చిందని యాదాద్రి భువనగిరి కలెక్టర్ హన్మంత్ కె.జెండగే తెలిపారు. స్టే తొలగింపునకు వచ్చే శుక్రవారం నాటికి కౌంటర్ దాఖలు చేయాలని కలెక్టర్ కు ముఖ్యమంత్రి సూచించారు. నాగ్ పూర్-విజయవాడ కారిడార్‌లో ఖమ్మం జిల్లాలో భూ సేకరణ పరిస్థితి ఏమిటని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ఖమ్మం సమీపంలోని విలువైన భూముల గుండా రహదారి పోతుందని, పరిహారం విషయంలో రైతులను ఒప్పిస్తున్నామని ఖమ్మం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. తల్లాడ-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ రహదారి పనులు సాగుతున్నందున, ప్రస్తుతం ఖమ్మం నుంచి అశ్వారావుపేట వరకు ఉన్న జాతీయ రహదారిని రాష్ట్ర రహదారిగా మార్చుకోవాలని ఎన్ హెచ్ఏఐ అధికారులు సూచిస్తున్నారని, దానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించవద్దని, జాతీయ రహదారిగానే దానిని కొనసాగించాలని మంత్రి తుమ్మల అభిప్రాయం వ్యక్తం చేశారు. హైదరాబాద్ -మన్నెగూడ రహదారి పనులు సాధ్యమైనంత త్వరగా ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. అందుకు ఎన్‌హెచ్ ఏఐ అధికారులు అంగీకరించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ నాగ్‌పూర్-విజయవాడ కారిడార్‌లో భాగంగా నిర్మిస్తున్న రహదారిలో పెద్ద గ్రామాలున్న చోట సర్వీసు రోడ్లు నిర్మించాలని, రైతులు పొలాలకు వెళ్లేందుకు వీలుగా అవసరమైన చోట్ల అండర్ పాస్‌లు నిర్మించాలని ఎన్ హెచ్ఏఐ అధికారులను కోరారు. ఈ అంశాన్ని పరిశీలిస్తామని ఎన్ హెచ్ఏఐ ప్రాజెక్టు సభ్యుడు అనిల్ చౌదరి బదులిచ్చారు. జాతీయ రహదారుల వెంట వ్యవసాయ వాహనాలు, రైతులు వినియోగించుకునేలా గ్రావెల్ రోడ్లు నిర్మించాలనే ప్రతిపాదన సమీక్షలో వచ్చింది. ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటామని ఎన్‌హెచ్ఏఐ ప్రాజెక్టు సభ్యుడు అనిల్ చౌదరి తెలిపారు. గ్రావెల్ రహదారి నిర్మించడం వలన రైతులకు ఉపయోగపడడంతో పాటు భవిష్యత్తులో రహదారి విస్తరణకు ఇబ్బందులు ఉండవని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఆర్మూర్-జగిత్యాల-మంచిర్యాల, విజయవాడ-నాగ్ పూర్ కారిడార్ రహదారులకు సంబంధించి అటవీ శాఖ భూముల బదలాయింపు సమస్య సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి వచ్చింది. స్పందించిన ముఖ్యమంత్రి అటవీ భూములకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ భూములు కేటాయించాలని నిజామాబాద్, మంచిర్యాల, మహబూబాబాద్ జిల్లాల కలెక్టర్లకు సూచించారు. ఈ విషయంలో రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ భూములను అటవీ శాఖకు బదలాయించి అటవీ శాఖ భూములను తీసుకొని రహదారుల నిర్మాణానికి ఉన్న ఆటంకాలను తొలగించాలని ముఖ్యమంత్రి సూచించారు. వివిధ శాఖల పరిధిలోని యుటిలిటీస్ తొలగింపునకు సంబంధించి చెల్లింపులు వేగవంతం చేయాలని, ఏవైనా సమస్యలుంటే ఎన్ హెచ్ఏఐతో సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని ముఖ్యమంత్రి సూచించారు. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి ఆరు వరుసల విస్తరణ పనులకు భూ సేకరణ పూర్తయినందున వెంటనే పనులు చేపట్టాలని రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎన్ హెచ్ఏఐ ప్రాజెక్టు మెంబర్ అనిల్ చౌదరిని కోరారు.

# అర్హులైన వారికే రైతుభరోసా పెట్టుబడి

(మొదటి తరువాయి)

పథకం అమలు కోసం ఉమ్మడి పది జిల్లాల్లో పర్యటించి ప్రజలు, రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించి విధివిధానాలు రూపొందించాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ క్రమంలో రైతు భరోసా అమలుపై తెలంగాణ సర్కార్ కసరత్తు చేస్తోంది. జిల్లాల వారీగా అనేక మంది నుంచి అభిప్రాయాలను సేకరిస్తోంది. అందులో భాగంగా ఖమ్మం జిల్లాలో మంత్రుల బృందం పర్యటించింది. ఈ జిల్లాల పర్యటన ముగిసిన తరువాత తుది నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. అందులో భాగంగానే జూలై 10 ఖమ్మం, 11న అదిలాబాద్, 12న మహబూబ్ నగర్, 15న వరంగల్, 16న సంగారెడ్డి(మెదక్), 18న నిజామాబాద్, 19న కరీంనగర్, 22న నల్గొండ, 23న రంగారెడ్డి కలెక్టర్ కార్యాలయాల్లో రైతుల నుంచి ప్రజాభిప్రాయాన్ని సేకరించనున్నట్లు షెడ్యూల్‌ను రూపొందించారు. రైతుభరోసాపై విధివిధానాల ఖరారు కోసం రైతు సంఘాలు, ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరిస్తున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. అన్నిజిల్లాలో అభిప్రాయాలు సేకరించి,




త్వరలో రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టబోతున్నామని తెలిపారు. అలాగే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా స్పందించారు. గత ప్రభుత్వం ఏ స్కీమ్ చేపట్టినా ప్రజల అభిప్రాయాలు తీసుకోలేదన్నారు. నాలుగు గోడల మధ్య నిర్ణయం తీసుకుని ప్రజలపై రుద్దారన్నారు. ప్రభుత్వానికి వచ్చే ప్రతీపైసా ప్రజల నుంచి వచ్చిందేనని, రైతులు ఇచ్చే సూచనలపై అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. అలాగే ఖమ్మం జిల్లాకు చెందిన మరో మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. రైతుల ఆలోచన మేరకే ప్రభుత్వం ముందుకెళు ్తందన్నారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. రైతుల అభిప్రాయం తీసుకున్నాకే రైతు భరోసాపై నిర్ణయం తీసుకుంటామన్నారు. నిజమైన రైతులకే రైతుభరోసా అందాలని మంత్రి తుమ్మల అన్నారు. ప్రజల ఆలోచనల మేరకు ప్రభుత్వం ముందుకెళ్తుందని తుమ్మల అన్నారు. గతంలో జరిగిన ఆర్థిక నష్టాన్ని ప్రజలు గమనించారని వ్యాఖ్యానించారు. చిన్న, సన్నకారు రైతులకు చేయూత నిచ్చేందుకే ఈ కార్యక్రమం చేపట్టామని వివరించారు. రైతుల అభిప్రాయాల సేకరణ తర్వాతే ప్రభుత్వ నిర్ణయం ఉంటుందని చెప్పారు.

# కాంగ్రెస్ మార్క్.. మార్పు వచ్చింది

(మొదటి తరువాయి)

సంక్షేమ పాఠశాలలో.. కలుషిత ఆహారం తిన్న విద్యార్థి జీవితం విషాదాంతంగా మారిన విషయాన్ని ఈ సందర్భంగా కేటీఆర్ ప్రస్తావించారు. నిన్న కోమటిపల్లి హాస్టల్‌లో ఉప్మాలో బల్లి పడి.. 20 మంది విద్యార్థులకు వాంతులు అయ్యాయన్నారు. సుల్తాన్ పూర్ జేఎన్టీయూ హాస్టల్‌లో చట్నీలో చిట్టెలుక దర్శనంతో విద్యార్థులు బెంబేలెత్తుతున్నారని కేటీఆర్ తెలిపారు. ఈ విషాహారం తింటే.. విద్యార్థుల ప్రాణాలకు గ్యారెంటీ ఎవరని ప్రశ్నించారు. అల్లారుముద్దుగా పెంచుకున్న తల్లిదండ్రులకు భరోసా ఎక్కడుందని నిలదీశారు. కలుషిత ఆహారం వల్ల... పిల్లలు ఆడుకోవాల్సిన వయసులో ఆసుపత్రుల పాలవుతున్నారన్నారు. అస్తవ్యస్థంగా మారిన ప్రభుత్వ వ్యవస్థ వల్లే.. విద్యార్థులకు ఈ అవస్థ... ఈ అస్వస్థత.. అని పేర్కొన్నారు. ఇకనైనా కాంగ్రెస్ సర్కారు కళ్లు తెరవాలన్నారు. లేకపోతే.. భావిభారత పౌరుల నిండు ప్రాణాలకే ప్రమాదమన్నారు. వైఫల్యాలను సరిచేయకపోతే ఊహించని విషాదం చోటు చేసుకుంటుందని తెలిపారు.

# విడాకులు ఇచ్చినా భరణం ఇవ్వాల్సిందే

(మొదటి తరువాయి)

పిటిషన్ వేశారు. దీనిని జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ అగస్టీన్, జార్జ్ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం కొట్టివేసింది. విడాకుల తర్వాత తమ భర్త నుంచి వారు భరణం కోరవచ్చని తీర్పునిచ్చింది. భరణానికి సంబంధించిన హక్కును కల్పించే ఆ సెక్షన్‌ను విడాకులు తీసుకున్న ముస్లిం మహిళలకు వర్తింపజేస్తున్నట్లు తెలిపింది. సెక్షన్ 125 వివాహితలకే కాకుండా మహిళలందరికీ వర్తిస్తుంది. మతంతో సంబంధం లేకుండా ఈ సెక్షన్ కింద వివాహితలు భరణం కోరవచ్చు. భరణం ఇవ్వడం అనేది దాతృత్వం కాదు. భార్య తమపై మానసికంగా, ఇతర రకాలుగా ఆధారపడి ఉంటుందనే వాస్తవాన్ని కొందరు భర్తలు గుర్తించడం లేదు. గృహిణి పాత్రను, ఆమె త్యాగాన్ని గుర్తించాల్సిన సమయం వచ్చిందని ధర్మాసనం తీవ్రంగా స్పందించింది. ప్రతి నెలా బాధిత మహిళకు 10వేల రూపాయలు ఇవ్వాలని పిటిషనర్ ను సుప్రీంకోర్టు ఆదేశించింది. విడాకులు తీసుకున్న తన భార్యకు భరణం ఇవ్వాలన్న తెలంగాణ హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టులో సవాల్ చేశారు పిటిషనర్. దీనిపై విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు తెలంగాణ హైకోర్టు తీర్పును సమర్థించింది. నిర్వహణ అనేది దాతృత్వం కాదని.. వివాహిత మహిళల హక్కు అని సుప్రీం కోర్టు తెలిపింది. గృహిణి అయిన భార్య మానసికంగా.. తమపై ఆధారపడుతుందనేది భర్తలకు తెలియదా అని, ప్రతీ పరుషుడు గృహిణి పాత్రను గుర్తించాలని జస్టిస్ నాగరత్న అన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసుపై హైకోర్టు సుమోటో విచారణ

(మొదటి తరువాయి)

కౌంటర్‌లో పేర్కొంది. పలువురు పోలీసు అధికారుల ఫోన్లు సైతం ట్యాపింగ్ చేసినట్టు తెలిపింది. ఈ వ్యవహారంపై బుధవారం మరోసారి హైకోర్టు విచారణ చేపట్టింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో మీడియా కూడా సంయమనం పాటించాలని, ట్యాపింగ్‌కు గురైన జడ్జిల వివరాలను వెల్లడి చేయొద్దని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ పలు రాజకీయ నాయకులు, హైకోర్టు జడ్జీల ఫోన్లు సైతం ట్యాపింగ్ చేసినట్లు పత్రికల్లో వచ్చిన కథనాలు వచ్చాయి. వాటిని సుమోటోగా స్వీకరించిన హైకోర్టు బుధవారం విచారణ జరిపింది. మరోవైపు ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుల్ని విచారించిన అధికారులు కీలక విషయాలను రాబట్టారు. అందులో హైకోర్టు న్యాయమూర్తుల ఫోన్లు కూడా ట్యాప్ చేశామని నింధితులు విచారణలో ఒప్పుకున్నారు. ఫోన్ ట్యాపింగ్‌కు గురైన జడ్జీల పేర్లు ఎక్కడ వాడొద్దు.

# తెలంగాణ డిజిపిగా జితేందర్ నియామకం

**-ప్రభుత్వం ఉత్తర్వులు..వెంటనే బాధ్యతలు స్వీకరణ**

**-సిఎం రేవంత్‌తో మర్యాదపూర్వక భేటీ**

హైదరాబాద్,

తెలంగాణ డీజీపీగా సీనియర్ ఐపీఎస్ అధికారి జితేందర్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు డీజీపీగా ఉన్న రవి గుప్తాను హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. బుధవారమే ఆయన బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం హోంశాఖ ముఖ్యకార్యదర్శిగా ఆయన ఉన్నారు. విజిలెన్స్ అండ్ ఇన్ఫోర్స్మెంట్ డీజీగా ఆదనపు బాధ్యతలు కూడా నిర్వర్తిస్తున్నారు. నూతన డీజీపీగా నియమితులైన జితేందర్ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. పంజాబ్ రాష్ట్రం జలంధర్‌లో రైతు కుటుంబంలో జన్మించిన జితేందర్ 1992 ఐపీఎస్ బ్యాచ్ అధికారి. ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు ఎంపికయ్యారు. తొలుత నిర్మల్ ఏఎస్పీగా పనిచేసిన అనంతరం బెల్లంపల్లి అదనపు ఎస్పీగా విధులు నిర్వర్తించారు. అప్పట్లో నక్సల్స్ ప్రభావం ఎక్కువగా ఉన్న మహబూబ్‌నగర్, గుంటూరు జిల్లాల ఎస్పీగా ఉన్నారు. తర్వాత ఢిల్లీ సీబీఐలో.., 2004-06 వరకు గ్రేహౌండ్స్‌లో పనిచేశారు. అనంతరం డీఐజీగా పదోన్నతి పొంది విశాఖపట్నం రేంజ్‌లో బాధ్యతలు నిర్వర్తించారు.

# తెలంగాణలో భారీగా ఐపీఎస్ అధికారుల బదిలీ

(మొదటి తరువాయి)

జైన్, గ్రేహౌండ్స్ అడిషనల్ డీజీగా స్టీఫెన్ రవీంద్ర, రాచకొండ కమిషనర్‌గా సుధీర్ బాబు, ఏసీబీ డైరెక్టర్‌గా తరుణ్ జోషి, మల్టీ జోన్ 1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, రైల్వే, రోడ్ సేఫ్టీ ఐజిగా రమేష్ నాయుడు, మల్టీజోన్ 1ఐజిగా సత్యనారాయణ,హైదరాబాద్ సీఆర్ హెడ్ కోటర్ డీసీపీగా రక్షితమూర్తి,మెదక్ ఎస్పీగా డి. ఉదయ్ కుమార్ రెడ్డి, వనపర్తి ఎస్పీగా గిరిధర్, ఈస్ట్ జోన్ డీసీపీగా బాలస్వామి, సౌత్ వెస్ట్ జోన్ డీసీపీగా చంద్రమోహన్ నియమితులయ్యారు.

## తెలంగాణ నూతన డీజీపీగా జితేందర్..?





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి కాంగ్రెస్ నాయకుడు రిటైర్డ్ జడ్జి

ప్రజా స్వేచ్ఛ-ఎల్బీనగర్

తెలంగాణ డీజీపీగా సీని యర్ ఐపీఎస్ అధికారి జితేందర్ నియామకం దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది. ఈమేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. బుధవారం ఇందుకు సంబంధించి ఉత్తర్వులు జారీ కానున్నట్లు తెలియ వచ్చింది. వాస్తవానికి మంగళవారం సాయంత్రం ఉత్తర్వులు వెలువడాల్సి ఉన్నా.. సీఎం మహబూబ్ నగర్ జిల్లా పర్యటన కారణంగా వాయిదా పడినట్లు తెలిసింది. ఈ ఉత్తర్వులు వెలువడితే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం నియమించిన తొలి డీజీపీ జితేందర్ కానున్నారు. ప్రస్తుతం ఆయన డీజీపీ హోదాలోనే హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్నారు. అలాగే విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్‌గా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తు న్నారు.

# సమస్యలు సత్వరమే పరిష్కరించాలి.

### -జిల్లా కలెక్టర్.

ప్రజా స్వేచ్ఛ/జనగామ బ్యూరో.

ప్రజావాణి లో స్వీకరించిన ప్రతి దరఖాస్తును తప్పని సరిగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వానా భాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం గ్రీవెన్స్ డే పురస్కరించుకొని ప్రజావాణి కార్యక్రమంలో పలు సమస్యలపై ప్రజలు అందించిన దరఖాస్తులను అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి కలెక్టర్ స్వీకరించారు. కొన్ని దరఖాస్తు లను తక్షణమే పరిష్కరిస్తూ...మరికొన్ని దరఖాస్తులను సంబంధిత అధికారులకు జారిచేస్తూ పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రీవెన్స్ లో అందించిన కొన్ని దరఖాస్తులు ఈ విధంగా ఉన్నాయి. పాలకుర్తి మండలం ఈరవెన్ను గ్రామానికి చెందిన ఒడిశాల ఐలయ్య వయస్సు 66 సంవత్సరాల ఉన్నందున ఏ పని చేసుకోలేక పోతున్నానని, తనకు పెన్షన్ మంజూరు చేయాల్సిందిగా దరఖాస్తు అందించారు. నర్మెట్ట మండలానికి చెందిన ఏదునూరి తేజస్విని తల్లితండ్రులు దరఖాస్తు అందిస్తూ తమ కూతురు దివ్యాంగురాలని మాటలు రావని, నడవలేదని పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్కు విజ్ఞప్తి చేశారు. చిల్పూర్ మండలం మల్కాపూర్ కు చెందిన భాగం యాదగిరి దరఖాస్తు అందిస్తూ కాళ్లు పనిచేయ నందున





జీవనోపాధి కష్టతరమవుతున్నదని తనకు దివ్యాంగు పింఛన్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. లింగాల ఘనపూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన ఆరె కొమరయ్య దరఖాస్తు అందిస్తూ తన తండ్రి ఆస్తి 8 ఎకరాలలో 4 ఎకరాలు తనకు భాగం ఇవ్వకుండా అన్న ఆరే ఉప్పలయ్య ఇబ్బందులకు గురి చేస్తున్నాడని తనకు న్యాయం చెయ్యాలని కోరారు. తరిగొప్పుల మండలం నరసింహపురంకు చెందిన మునిగంటి కేదారి తన దరఖాస్తు అందిస్తూ తాము మొదటి తల్లి సంతానమని తమ తండ్రి రెండవ వివాహం చేసుకొని చనిపోయారని తండ్రి పేరున ఉన్న ఎకరం పొలం తమ మారుతల్లి రిజిస్ట్రేషన్ చేసుకోవడమే కాక విక్రయించేందుకు ప్రయత్నాలు చేస్తున్నదని తమకు న్యాయం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు జనగామ జిల్లా కేంద్రంలోని గీతా నగర్ కు చెందిన వంగ కరుణాకర్

తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి కాంగ్రెస్ నాయకుడు రిటైర్డ్ జడ్జి

రెడ్డి దివ్యాంగు పింఛన్ కొరకు స్లాట్ బుక్ లో సాంకేతిక కారణంల చేత ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని తమ సమస్యను పరిష్కరించాల్సిందిగా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రీవెన్స్ లో అందించిన ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ గ్రీవెన్స్ డే లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, స్టేషన్ఘన్పూర్ ఆర్డీవో వెంకన్న, జడ్పీ సీఈవో అనిల్ కుమార్, డి ఆర్ డి ఓ మొగులప్ప, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయ జేఏసీ ఆధ్వర్యంలో ఆగస్టు 25న మహనీయుల మిని జాతరకు ఆహ్వానం

ప్రజా స్వేచ్ఛ-ఎల్బీనగర్

మానవ పరిణామ వికాస క్రమంలో మలుపులు ఎన్నో. మైలు రాళ్లు మరెన్నో. అనుభవాలు ఎన్నో. అధ్యాయాలు ఎన్నెన్నో. అధ్యనాలు, అనుభవాల సారం, ఆలోచనల ఫలితం వెరసి ఈ జ్ఞాన సముదాయం. బుద్ధిజీవులు ఆదినుంచీ అధిపత్యాన్ని అసలే సహించలేదు. ఎదిరించకపోతే బెదిరించే వాళ్లదే రాజ్యం అని గ్రహించిండ్లు. ప్రతిఘటించిండ్లు. ప్రాణాలను తృణ ప్రణాయంగా ఎంచిండ్లు. చావుకు సాహసం నేర్పిండ్లు. ఆ త్యాగాల సాలు ఈనాటికీ కొనసాగుతుంది. అనాదిగా ఆధిపత్యంతో పాటే తిరుగుబాటు మొదలయింది. అన్యాయం ఏ రూపంలో ఉన్నా ప్రశ్నించుడు పరిపాటైంది. ప్రజల పక్షాన నిలబడి ప్రభువులను నీలదీసిన మహనీయులు ఎందరో. ప్రాణ త్యాగానికి వెనకాడకుండా నిగ్గదీసిన ధీరులు ఎందరో. ఎప్పటికప్పుడు దుర్నీతిని నిలదీసిండ్లు. దుర్మార్గలను ఎండగట్టిండ్లు. సమసమాజ స్థాపనకు కృషి చేసిండ్లు. మానవీయ విలువల పరిరక్షణ కోసం మార్గదర్శులు అయిండ్లు. మన భారత దేశంలో లోకాయుతులు, చార్వాకులు, బుద్ధుడు మొదలు బుద్ధిజీవులు ఎందరో ప్రత్యామ్నాయం కోసం పాటు పడుతూనే ఉన్నరు. ఆధునిక సామాజిక విప్లవ పితామహుడు మహాత్మ జోతిరావు పూలే, సావిత్రి బాయి పూలే, షేక్ ఫాతిమా, ఛత్రపతి సాహు మహారాజు, నారాయణ గురు, పెరియార్ రామస్వామి నాయంకర్, బాబాసాహెబ్ అంబేద్కర్ ల ఆలోచనలను అక్షరాల కాన్షిరాం ఆచరించి నిరూపించిండు. తెలంగాణల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, పండుగ సాయన్న ముదిరాజ్, దొడ్డి కొమురయ్య యాదవ్, జాటోత్ థాను నాయక్, కొమురం భీమ్, చాకలి ఐలమ్మ, సంగం లక్ష్మి బాయి, కొండా లక్ష్మణ్ బాపూజీ, బెల్లి లలిత యాదవ్, మారోజు వీరన్న, శ్రీకాంతచారి, ప్రొఫెసర్ జయ శంకర్, ప్రజా వాగ్గేయకారుడు గద్దర్ వరకు ప్రజల పక్షాన నిలబడి వీరోచితంగా ప్రభువులతో కొట్లాడిన మహనీయులను తలుచుకుందాం. తెలుసుకుందాం. వాళ్ళ స్ఫూర్తి పొందుదాం. తెలంగాణల సామజిక న్యాయ సాధన, ప్రజాస్వామ్య పరిరక్షణ ధ్యేయంగా నిశ్శబ్ద ఓట్ల విప్లవంతో బహుజన రాజ్యాన్ని స్థాపించుకుందాం.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి కాంగ్రెస్ నాయకుడు రిటైర్డ్ జడ్జి


బహుజన సోదరులారా రాండ్లి. కదిలి రాండ్లి. కలిసి రాండ్లి. హైదరాబాద్ రవీంద్ర భారతిల సామాజిక న్యాయ సాధన ఆధ్వర్యంలో ఆగష్టు 25 (ఆదివారం ఉదయం 10 నుచి సాయంత్రం 5 గంటల వరకు ) మహనీయుల జాతర నిర్వహించుకుందాం. అట్టి నిర్వహణ, ఏర్పాట్లలో మీరూ భాగస్వాములు కావాలని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నం. ఈ మేరకు 11-07-2024 గురువారం మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల వరకు జరిగే సన్నాహక సమావేశానకి హాజరై మీ భాగస్వామ్యాన్ని ప్రకటించగలరు. అడ్రస్

ఫ్లాట్ నెంబర్ 502, సాయి కృష్ణ రెసిడెన్సీ, పిల్లర్ నెంబర్ 15, అశోక్ నగర్, ఇందిరా పార్క్ దగ్గర, హైదరాబాద్. సామాజిక న్యాయ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ 939424344, వైస్ చైర్మన్ గులాబ్ అమరేందర్ ముదిరాజ్ 8466920002 బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ మీనగ గోపి బోయ 9849175645 పాలూరి లక్ష్మి అధ్యక్షులు నారీ సమాజ్ 8332936717 పరమేశ్వరి గౌడ్

సావిత్రి బాయి పూలే ఫౌండేషన్ 6304236453 అడ్వకేట్ మామిడి ప్రమీల జాయింట్ సెక్రటరీ, నల్లగొండ బార్ అసోసియేషన్ 9000569228 ఫ్లాట్ నెంబర్ 502, సాయి కృష్ణ రెసిడెన్సీ, పిల్లర్ నెంబర్ 15, అశోక్ నగర్, ఇందిరా పార్క్ దగ్గర, హైదరాబాద్.

## 35వేల పోస్టల్ ఉద్యోగాల భర్తీకి త్వరలో నోటిఫికేషన్

ప్రజా స్వేచ్ఛ-ఎల్బీనగర్



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి కాంగ్రెస్ నాయకుడు రిటైర్డ్ జడ్జి

ఇండియన్ పోస్టల్ డిపార్ట్ మెంట్ నిరుద్యోగులకు అదిరిపోయేశుభవార్తను అందించింది. దాదాపు 35వేలకు పైగా ఉద్యోగాల ను భర్తీ చేసేందుకు నోటిఫి కేషన్ త్వరలోనే జారీ చేయ నుంది.దీనికి సంబంధించిన పూర్తి వివరాలు... దేశవ్యాప్తంగా పలు పోస్టల్ సర్కిళ్లలో ఈ ఖాళీలను భర్తీ చేయనుంది.గ్రామీణ డాక్ సేవక్ పోస్టులకు అర్హులైన నిరుద్యోగుల నుంచి పోస్టల్ శాఖ దరఖాస్తులను ఆహ్వా నిస్తుంది.ఈ నోటిఫికేషన్ ఎప్పుడో విడుదలవ్వాల్సి ఉండగా..ఎలక్షన్ కోడ్ కారణంగా వాయిదా పడిన సంగతి తెలిసిందే. అయితే ఈ నోటిఫికేషన్ ఈ నెలాఖరు లేదా వచ్చే నెల మొదటి వారంలో విడుదల కానుంది.ఈ నోటిఫికేషన్ ద్వారా 35000 ఉద్యోగా లను భర్తీ చేస్తారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలంటే అభ్యర్థులు పదవ తరగతి పూర్తి చేయాలి.ఎంపిక విధానం కూడా పదో తరగతి మార్కుల ఆధారంగానే ఉంటుంది. పదో తరగతిలో ఎక్కువ మార్కులు వచ్చిన అభ్యర్థులను ఈపోస్టులకు ఎంపిక చేస్తారు. దరఖాస్తు చేసే అభ్యర్థుల వయస్సు 18ఏండ్ల నుంచి 40ఏండ్ల మధ్య ఉండాలి.ఎస్సీ,ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు, దివ్యాంగులకు పదేళ్ల గరిష్ట వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. ఈ నోటిఫికేషన్ ద్వారా బీపీఎం, ఏబీఎం వంటి పోస్టులను భర్తీ చేస్తారు.ఎంపికైన అభ్యర్థులకు నెలకు వేతనం రూ.10వేల నుంచి రూ.12వేల వరకు ఉంటుంది. దీనికి సంబం ధించిన పూర్తి వివరాలను అధికారిక వెబ్ సైట్ https://indiapostgdsonline.gov.in సందర్శించి తెలుసుకోవచ్చు. గతేడాది 50వేలకు పైగా జీడీఎం పోస్టులను భర్తీ చేశారు.

## ప్రధానోపాధ్యాయుడు జాజాల శ్రీనివాస్ గారికి జన్నారం మండల బిసి సంఘముచే సన్మానం

ప్రజా స్వేచ్ఛ-ఎల్బీనగర్

బిసి కులాల ఉద్యమ పోరాట సంఘం మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆడెపు లక్ష్మీనారాయణ గారు మాట్లాడుతూ బాగా చదువు చెప్పి బదిలీ అయ్యే ఉపాధ్యాయుడిని కన్నీటితో సాగనంపిన పిల్లలను చూసాం ఆ ఉపాధ్యాయుడే కావాలని ఆందోళన చేసిన స్కూలు పిల్లలను చూశాము కానీ ఇక్కడ విద్యార్థుల భవితకు కృషిచేసిన ఓ టీచర్ బదిలీ కాగా ఆయన వెళ్లిన పాఠశాలలోనే పాత స్కూల్ విద్యార్థులు అందరూ ఇప్పుడు కొత్త స్కూల్లో చేరారు ఒకరో ఇద్దరో కాదు ఏకంగా 141 మంది విద్యార్థులు ఉపాధ్యాయుడు బదిలీ అయిన పాఠశాలలోనే చేరడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో ఈ ఘటన చోటు చేసుకుంది మండలంలోని పొనకల్ ప్రాథమిక పాఠశాలలో 12 ఏళ్లుగా విధులు నిర్వహించిన ప్రధానోపాధ్యాయుడు జాజాల శ్రీనివాస్ గారు ఇటీవల బదిలీ అయ్యారు ఆయన పొనకల్ పాఠశాలలో చేరిన మొదట్లో కేవలం 27 మంది విద్యార్థులు మాత్రమే ఉండేవారు అంకితభావం విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని తపనతో తోటి ఉపాధ్యాయులతో కలిసి విద్యాబోధన చేస్తూ మంచి ఫలితాలు తీసుకొచ్చారు గురుకుల నవోదయ వంటి పరీక్షలకు శిక్షణ ఇస్తూనే సాంస్కృతిక కార్యక్రమాలు ఇతర కార్యక్రమాలు నిర్వహించారు గత ఐదేళ్లుగా జూన్ చివరి లోనే ఆ స్కూల్లో కొత్త విద్యార్థులు చేరడానికి అవకాశం లేకుండా (నో అడ్మిషన్) బోర్డు తగిలిస్తున్నారు. పొనకల్లో ఉన్న పాఠశాలకు మండలంలోని 10 గ్రామాల నుంచి పిల్లలను తల్లిదండ్రులు ఆటోలలో పంపించేవారు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల కంటే ఈ స్కూలు నుండే గురుకుల నవోదయ పరీక్షల్లో ఎక్కువగా విద్యార్థులు ఎంపికవుతున్నారు శ్రీనివాస్ వారికి అత్యుత్తమ బోధన అందించడమే కాకుండా తోటి ఉపాధ్యాయులతో కలిసి అంకితభావంతో జిల్లా స్థాయిలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు






తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి కాంగ్రెస్ నాయకుడు రిటైర్డ్ జడ్జి

### బదిలీ అయిన బడికే విద్యార్థులు వెళ్ళినారు

ఇటీవల ఎస్ జి టి లను ప్రభుత్వం బదిలీ చేయగా జాజాల శ్రీనివాస్ గారు మండలంలోని అక్కపెల్లిగూడ ప్రాథమిక పాఠశాలకు ఈనెల 1న బదిలీ అయ్యారు విషయం తెలుసుకున్న విద్యార్థులు అక్కడికే ఆ పాఠశాలకే వెళ్తామని మారాం చేయడంతో తల్లిదండ్రులు కూడా ఆయనపై నమ్మకంతో ఆ విద్యార్థులను ఆ స్కూల్లో చేర్పించారు ఇప్పటివరకు 11 మంది ఉన్న అక్కపెల్లిగూడ ప్రాథమిక పాఠశాలలో 141 మంది చేరినారు దీంతో 152 మంది విద్యార్థులతో ఆ అక్కపెల్లిగూడ బడి కళకళలాడుతోంది టీజీపల్లి ,దేవునిగూడ, కామన్ పెల్లి , కిష్టాపూర్ , ఇంధన్ పల్లి, గాంధీనగర్ , జువ్విగూడ, జన్నారం గ్రామాల నుంచి పిల్లలు ఆటోలలో ఆ పాఠశాలకు వస్తున్నారు. ఈ సంచలన వార్త అన్ని జాతీయ ప్రాంతీయ పేపర్లలో ప్రముఖ వార్తగా వ్రాయబడినది నేడు 10 జూలై 2024న బిబిసి న్యూస్ ఛానల్ వాళ్ళు కూడా వచ్చి న్యూస్ కవరేజ్ చేసినారు ఈ సందర్భంగా జన్నారం మండల బీసీ సంఘం తరఫున బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆడేపు లక్ష్మీనారాయణ గారు ప్రధానోపాధ్యాయుడు జాజాల శ్రీనివాస్ గారిని శాలువా కప్పి పూలమాల వేసే సత్కరించారు ఈ కార్యక్రమంలో కరీంనగర్ జోన్ బీసీ కేయుపిఎస్ కన్వీనర్ కే ఏ నరసింహులు గారు , ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం కన్వీనర్ కోడూరి చంద్రయ్య గారు , కో కన్వీనర్ కదార్ల నరసయ్య గారు , మండల బీసీ సంఘం యువ నాయకుడు దాసరి శ్రీనివాస్ గారు, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు వేమునూరు శేఖర్ గారు అరుణ్ కుమార్ గారు మేరు దర్జీ సంఘం అధ్యక్షుడు రాజుల దేవి వెంకటేష్ గారు, మాడిశెట్టి సంతోష్ గారు , కర్నే అరుణ్ కుమార్ గారు , మామిడి విజయ్ గారు తదితరులు పాల్గొన్నారు

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా జక్కుల నరేందర్ యాదవ్



హుజూర్ నగర్, 10జూలై ప్రజా స్వేచ్ఛ
ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం హుజూర్ నగర్ కార్యాలయం సంఘ అధ్యక్ష ఎన్నికలు జిల్లా సహకార అధికారి పద్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికలలో ఒకే ఒక్క నామినేషన్ జక్కుల నరేందర్ యాదవ్ పేరు మీద వచ్చినందున జక్కుల నరేందర్ యాదవ్ ని ఏకగ్రీవంగా సంఘం అధ్యక్షునిగా జిల్లా సహకార అధికారి పద్మ ప్రకటించారు. ఈ సందర్భంగా జక్కుల నరేందర్ మాట్లాడుతూ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమోద ఉత్తమ్ కుమార్ రెడ్డికి, కోదాడ ఎమ్మెల్యే నలమోద ఉత్తమ్ పద్మావతి రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ఎన్నికలో తన ఏకగ్రీవానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం హుజూర్ నగర్ అభివృద్ధికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో అభివృద్ధి కోసం నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సుపరిండెంట్ పద్మజ, అసిస్టెంట్ రిజిస్ట్రార్ అంజయ్య ,ఆడిటర్ అంబేద్కర్ , సంఘ ఉపాధ్యక్షులు కంచర్ల మధుసూదన్ రెడ్డి , డైరెక్టర్లు దేవర మల్లీశ్వరి , జక్కుల మల్లమ్మ , ఇందిరాల లక్ష్మీ , కందుల పద్మ , మీసాల శ్యాంసుందర్ , గోసుల శ్రీను , కటారి శ్రీను , రాయల వెంకటేశ్వర్లు,దుగ్గి బ్రహ్మం,భూక్య లచ్చిరాం నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వామపక్ష పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యవస్థీకృత వ్యభిచారం చట్టరీత్యా నేరం

**- సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి**
**-వివిధ చట్టాలపై అవగాహనా సదస్సు**




వనస్థలిపురం,ప్రజా స్వేచ్ఛ
వ్యవస్థీకృత వ్యభిచారం చట్టరీత్యా నేరం అని రంగారెడ్డి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి పి.శ్రీదేవి వ్యాఖ్యనించారు. ఎల్బీనగర్ లోని రంగారెడ్డి జిల్లా కోర్టు ప్రాంగణంలో గల డీఎల్ఎస్ఏ భవనంలో వివిధ చట్టాల పైన బుధవారం అవగాహనా సదస్సు నిర్వహించినారు. సదస్సులో జడ్జి శ్రీదేవి ముఖ్య అతిథిదిగా హాజరై మాట్లాడారు. వివిధ చట్టాల గురించి క్లుప్తంగా పేర్కొన్నారు. లైంగిక వృత్తి మీద సుప్రీం కోర్టు ఇచ్చిన బుద్ధదేవ్ కర్మస్కర్ వర్సెస్ స్టేట్ అఫ్ పశ్చిమ బెంగాల్ తీర్పు గురించి వివరించారు. అలాగే నల్సా పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో న్యాయవాది సత్యనారాయణ రెడ్డి, ఎల్బీనగర్ ఇన్ స్పెక్టర్ రామాంజనేయులు, చైతన్యపూరి ఇన్ స్పెక్టర్ వెంకటేశ్వర్లు, మహిళా అభివృద్ధి సంఘం ప్రాజెక్ట్ డైరెక్టర్ లలిత, మహిళా అభివృద్ధి సంఘం ప్రతినిధులు శ్యామల దేవి, అమిత రాణి, రజిని దేవి, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## జక్కుల నరేందర్ ను సన్మానించిన టౌన్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు



హుజూర్ నగర్,ప్రజా స్వేచ్ఛ
గౌరవ మంత్రివర్యులు ఇరిగేషన్ మరియు పౌరసరఫరాల శాఖా మంత్రి కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి ఆశీస్సులతో...ఈరోజు హుజూర్ నగర్ పరపతి సంఘంలో జరిగిన డైరెక్టర్ల ఎన్నికలలో పిఎసిఎస్ నూతన చైర్మన్ గా ఎన్నికైన జక్కుల నరేందర్ ను శాలువాలతో సన్మానించిన హుజూర్ నగర్ టౌన్ కాంగ్రెస్ మహిళా సంఘం మరియు టౌన్ మహిళా అధ్యక్షురాలు చప్పిడి సావిత్రి, ప్రధాన కార్యదర్శి పాశం కోటమ్మ , వర్కింగ్ సర్పంచ్ జక్కుల సుజాత,కార్యదర్శి ఓర్సు కుమారి మహిళలు పాల్గొన్నారు.

## ఓపెన్ జిమ్ కొరకు మున్సిపల్ కమీషనర్ వినతి పత్రం



ఆసిఫాబాద్ ప్రజా స్వేచ్ఛ
కాగజ్ నగర్ వాకర్స్ అయిన మేమంతా మిమ్మల్ని కోరే దేమనగా రోజూ చాలా మంది ఉదయం, సాయత్రం, కాగజ్ నగర్ నడకకు అనుకూలమైన, ప్రధానమైన చోటుగా భావించే ఎస్.పి. ఎం క్రీడా మైదానంలో వృద్ధులు, యువతి ,యువకులు వచ్చి ఉదయాన్నే వాకింగ్ చేస్తున్నారు. ,అనేది అందరికీ తెలిసిన విషయమే. మంచి వ్యాయమనికి, దేహ దారుఢ్యానికి ఓపెన్ జిమ్' ఏర్పాటు చేసినట్టైయితే చాలా మందికి అనుకూలంగానూ మరియు మున్సిపల్ సేవలను ఎక్కువ మందికి విస్తరించినట్టు గానూ ఉంటుంది కావునా దయతలిచి వెంటనే ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయగలరని ప్రార్థన. ధన్య వాదములతో, అభినందనలతో కాగజ్ నగర్ వాకర్స్ ఎం సుభాష్ ,రెడ్డి గోపి ,టి మల్లేష్ , పాపయ్య ,తుమ్మ రమేష్, ముంజం ఆనంద్ కుమార్, చిన్న ,బోడేకర్ రామకుమార్ ,బాలాజీ రావు,వెంకన్న, మధుకర్, ఎ.శ్రీనివాస్, నరసింహ స్వామి, మాణిక్యం, లహోను, జమీల్, రామ్ కుమార్, రమేష్, జగన్, చంద్రయ్య, నయీమ్, రఫిక్, తదితరులు పాల్గొన్నారు.

## నలుగురిపై కేసు నమోదు




ఆసిఫాబాద్ జిల్లా, ప్రజా స్వేచ్ఛ
దహెగాం మండలంలోని ఫెన్సింగ్ వైర్, పోల్స్ తొలగించి ఫెన్సింగ్ను ఎత్తుకెళ్లిన బూతె నాగరాజు, జనుగరి గణపతితోపాటు మరో ఇద్దరిపై కేసు నమోదైనట్లు ఎస్ఐ కందూరి రాజు మంగళవారం తెలిపారు. మండల కేంద్ర శివారులో చిలువేరు మణికంఠ, కృష్ణారెడ్డిల పేరున భూమి ఉంది. భూమి చుట్టూ సోమవారం కంచె వేసుకున్నారు. నలుగురు తీగను తొలగించడంతోపాటు చిలువేరు కమలాకర్ ను చంపుతామని బెదిరించడంతో ఆ నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## నూతన కలెక్టర్ ని మరియు నూతన ఎస్పీ నీ కలిసిన మాజీ ఎమ్మెల్యే



ఆసిఫాబాద్ జిల్లాప్రజా స్వేచ్ఛ
ఆసిఫాబాద్ జిల్లాకు ఇటీవల నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన వెంకటేష్ దీత్రే ని జిల్లా మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు జాబురే రవీందర్, తాజ్ బాయ్ పాల్గొన్నారు. నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన డి. వి శ్రీనివాసరావుని మంగళవారం ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచం అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు జాబురే రవీందర్, బండి సాయి ఉన్నారు.

## గోలేటిలో మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు



ఆసిఫాబాద్ జిల్లా, ప్రజా స్వేచ్ఛ
గోలేటి గ్రామపంచాయతీ పరిధిలో ఉమ్మడి అదిలాబాద్ ఇంచార్జ్ మంత్రి సీతక్క జన్మదిన వేడుకలను మంగళవారం రెబ్బెన మండలంలోని గోలేటి గ్రామపంచాయతీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐఎన్టియుసి నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గుర్రంపోడు మండలకేంద్రంలో ఘనంగా కలకొండ శ్రీకాంత్ జన్మదిన వేడుకలు.



గుర్రంపోడు:జులై ప్రజా స్వేచ్ఛ
గుర్రంపోడు మండలం నడికూడ గ్రామానికి చెందిన జెడ్పీటీసీ సోషల్ మీడియా ఇంచార్జి కలకొండ శ్రీకాంత్ జన్మదిన వేడుకలను బుధవారం గుర్రంపోడు మండలకేంద్రంలో మాజీ జెడ్పీటీసీ సరిత రవికుమార్ గౌడ్ సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ గౌడ్ కేక్ కట్ చేసి శాలువా కప్పి కలకొండ శ్రీకాంత్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోనుగోటి నరసింహారావు,గుండెబోయిన కిరణ్ కుమార్,పగిళ్ళ లాలయ్య, జాల యాదయ్య,వెల్లాయరన్, బొడ్డుపల్లి జగదీష్,రాము తదితరులు పాల్గొన్నారు.

## పుట్టిన రోజు సందర్భంగా అనాథలకు అన్నదానం



హుజూర్ నగర్,ప్రజా స్వేచ్ఛ
సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని శ్రీనగర్ కాలనీలో ఉన్న జిప్సీ అనాథ శరణాలయంలో బుధవారం రోజు శ్రీ శ్రీనివాస్ చారి కూతురు శ్రీ సంయుక్త పుట్టినరోజు సందర్భంగా అనాథ పిల్లలకు భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం 2000వేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన సంధర్భంగా శ్రీనివాసచారి మాట్లాడుతూ పిల్లలు శ్రద్ధాసక్తులతో చదివి గొప్పవారు కావాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో 24 మంది అనాథ పిల్లతో పాటుగా శరణాలయ నిర్వాహకులు హేమంత్ మరియు శ్రీనివాసా చారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మధుసూదన్ రెడ్డి




వనస్థలిపురం, ప్రజా స్వేచ్ఛ
యూత్ కాంగ్రెస్ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడిగా గుర్జాల మధుసూదన్ రెడ్డి నియమితులయ్యారు. ఆయనను నియమిస్తూ టీపీసీసీ ప్రచారా కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ నియామక ఉత్తర్వులను బుధవారం అందజేశారు. రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రవికాంత్ గౌడ్, పార్టీ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడు కుట్ల నర్సింహ యాదవ్, ఎల్బీనగర్ నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డికి మధుసూదన్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



బీఎన్ రెడ్డి నగర్ డివిజన్ లో పలు అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా.. పంచాయతీరాజ్ టీచర్స్ కాలనీ ఫేస్-1 కమ్యూనిటీ హాల్ రూ.33,20,000, పంచాయతీరాజ్ టీచర్స్ కాలనీ ఫేస్-2 పార్క్ రూ.17,00,000, బీఎన్ రెడ్డి నగర్ ఫేస్-1 పార్క్ రూ.30,00,000 నిధులతో అభివృద్ధి పనులను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ప్రారంభించారు.
- జర్నలిస్ట్ డైరీ, మనస్థలిపురం

## దివ్యాంగులకు బస్సు పాసుల పంపిణీ




**ఆసిఫాబాద్ జిల్లా,ప్రజా స్వేచ్ఛ**
బెజ్జూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 11 న ఆర్టీసీ ఆధ్వర్యంలో దివ్యాంగులకు రాయితీపై బస్సు పాసులను పంపిణీ చేయనున్నట్లు ఎంపీఓ రమేష్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సదరం ధ్రువపత్రం, ఆధార్ కార్డు జిరాక్స్ తో పాటు రెండు పాస్ ఫొటోలు వెంట తీసుకురావాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

## మెగా కంటి వైద్యశిబిరానికి స్పందన



**ఆసిఫాబాద్ జిల్లా, ప్రజా స్వేచ్ఛ**
కాగజ్ నగర్ లోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవ నంలో మంగళవారం ఆ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన లభించింది. విశ్రాంత ఉద్యోగులు, ఆరోగ్యశ్రీ లబ్ధిదారులకు శరత్ మాక్స్ విజన్ ఐ ఆసుపత్రి కంటి వైద్య నిపుణులు హంసల్, నవీన్లు పరీక్షలు చేశారు. 12 మందికి పరీక్షలు నిర్వహించగా, 4గురికి శస్త్ర చికిత్సకు సిఫారసు చేశారు. అధ్యక్ష, ఉపాధ్యక్షులు జయదేవ్, నరసయ్య, కార్యదర్శి శివప్రసాద్ పాల్గొన్నారు.

## కాగజ్ నగర్ లైన్స్ క్లబ్ 15వ ఇన్స్టాలేషన్ కార్యక్రమము



**ఆసిఫాబాద్ ప్రజా స్వేచ్ఛ**
కాగజ్ నగర్ పట్టణం ఐఎంఏ భవన్లో లైన్స్ క్లబ్ కాగజ్ నగర్ కొత్తపేట 15వ ఇన్స్టాలేషన్ కార్యక్రమము ప్రోగ్రాం చైర్మన్ డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లయన్ బద్రేశం సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ 320 G ఇన్సులేషన్ చేశారు అధ్యక్షుడిగా లయన్ రతన్ గైన్ కార్యదర్శిగా లయన్ అరుణ్ కుమార్ లోయ కోశాధికారిగా లయన్ రవి వర్మ ఎన్నికైనారు ఈ కార్యక్రమంలో డిస్టిక్ క్యాబినెట్ ట్రెజరర్ ఇరుకుల్లా ఆనంద్ రీజియన్ చైర్పర్సన్ లయన్ అరికెల్లరాజయ్య జోన్ చైర్ పర్సన్ శంకర్ ఎక్స్టెన్షన్ చైర్మన్ లయన్ కటుకూరి సత్యనారాయణ మరియు లైన్స్ క్లబ్ సభ్యులు పెద్దపల్లి కిషన్ రావు లయన్ వెంకట్ లక్ష్మణ్ పూర్వ అధ్యక్షుడు పాలకు నాగేష్ కోశాధికారి పునీత్ గో పూర్వ జోన్ చైర్ పర్సన్ లయన్ డా అనిత లయన్ డాక్టర్ విద్యాసాగర్ ఇతర సభ్యులు పాల్గొన్నారు

## శిథిలావస్థలో కౌటాల తహసీల్దార్ కార్యాలయం




**ఆసిఫాబాద్ జిల్లా,ప్రజా స్వేచ్ఛ**
కౌటాల మండలం తహసీల్దార్ కార్యాలయం శిథిలావస్థలో ఉండటంతో సిబ్బంది, అధికారులు తమ ప్రాణాలను అనుక్షణం క్షణ క్షణం గుప్పెట్లో పెట్టుకుని బతుకుతూ తహసీల్దార్ కార్యాలయంలో తమ విధులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యాలయం శిథిలావస్థలో వుందని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఇన్నోవా లారీ ఢీ



**ఆసిఫాబాద్ జిల్లా, ప్రజా స్వేచ్ఛ**
వాంకిడి మండలంలోని గోయగాం గ్రామ సమీపంలో బుధవారం ఉదయం జాతీయ రహదారిపై లారీ, ఇన్నోవా ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు 108కు సమాచారం అందజేయడంతో అక్కడికి చేరుకున్న సిబ్బంది బాధితులను మెరుగైన చికిత్స నిమిత్తం మంచిర్యాల ఆసుపత్రికి తరలించారు.

## చదువుకు పోవాలంటే బురదలో నడవాల్సిందే



**ఆసిఫాబాద్ జిల్లా, ప్రజా స్వేచ్ఛ**
రెబ్బెన మండలం గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి గోలేటి గ్రామపంచాయతీ లోని గోపాల్ వాడకు వెళ్లాలంటే రోడ్డంతా బురదమయం చదువుకునే విద్యార్థులు చదువుకు వెళ్లాలంటే ఈ బురదలో వడవాల్సిందే అని చెప్తున్నారు. పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎలాంటి స్పందన లేదని ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే పట్టించుకోని మాకు రోడ్డు సౌకర్యం కల్పిస్తే బాగుంటుందని విద్యార్థులు కాలనీవాసులు కోరుతున్నారు.

## స్కూల్ ఆవరణలో నిరసన

**ఆసిఫాబాద్ జిల్లా, ప్రజా స్వేచ్ఛ**
కాగజ్ నగర్ పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ యజమాన్యం సకాలంలో బస్సు సౌకర్యం కల్పిస్తామని చెప్పినా సరైన సమయంలో స్కూల్ బస్ రావడం లేదని స్కూల్ ఆవరణలో విద్యార్థి తండ్రి ప్రవీణ్ నిరసన వ్యక్తం చేశారు. తన బాబు రెండో తరగతి, పాప అయిదో తరగతి చదువుకుంటున్నారని తెలిపారు. ఇప్పటికైనా యజమాన్యం బస్సును ఏర్పాటు చేయాలని కోరుతున్నాడు.



## టీయూడబ్ల్యూజే (ఐజేయు ) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడికి సన్మానం



**ఆసిఫాబాద్ జిల్లా,ప్రజా స్వేచ్ఛ**
ఆసిఫాబాద్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం ( టీయూడబ్ల్యూజే ) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన ఆర్ ప్రకాష్ రెడ్డి బుధవారం జిల్లా కేంద్రానికి వచ్చిన సందర్భంగా టియుడబ్ల్యూజే జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆయనకు శాలువాతో ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు అతి త్వరలో ఇప్పించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టియూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహమన్ , జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్, టీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణ, కోశాధికారి ఆడప సతీష్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవునూరి రమేష్, టియుడబ్ల్యూజే నాయకులు సురేష్ చారి , తారు, అబ్దుల్ హన్నాన్ , మిలీన్ పాల్గొన్నారు.

## చింతలమానేపల్లిలో పోచమ్మకు మొక్కులు తీర్చుకున్న గ్రామస్థులు



**ఆసిఫాబాద్ జిల్లా, ప్రజా స్వేచ్ఛ**
చింతలమానేపల్లిలోని సలుగుపల్లి గ్రామంలో బుధవారం మదన పోచమ్మ, శ్రీ లక్ష్మి దేవికి గ్రామస్థులు మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామస్థులంతా డప్పు చప్పులతో, అట పాటలతో శోభాయాత్రగా వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు.

## విద్యుత్ శాఖ అధికారులతో కలిసి కౌటాల

**-132/33 KV సబ్ స్టేషన్ పనులను పరిశీలించిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు**



**ఆసిఫాబాద్ జిల్లా, ప్రజా స్వేచ్ఛ**
కౌటాల మండలంలో నిర్మిస్తున్న 132/33 కె.వి సబ్ స్టేషన్ పనులను విద్యుత్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తయితే సిర్పూర్ నియోజకవర్గం లో చాలావరకు లో వోల్టేజ్ మరియు కరెంటు కోతల సమస్య పరిష్కారమవుతుందని అన్నారు. దసరా లోపు ఈ సబ్ స్టేషన్ పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎల్ములే మల్లయ్య, బండి రాజేందర్ గౌడ్, దుర్గం మోతిరాం, మేకల తిరుపతి, సుశీల్ మండల్, డుబ్బుల మురళీ, చాప్లె సుధాకర్, కుకుడ్ కార్ రమేష్, డుబ్బుల రావు, మిథున్ కవిరాజ్, గణేష్ రప్తన్, ప్రకాష్, దేశ్ ముఖ్ బద్రేశ్వర్, మైదం శంకర్, రౌతు రామయ్య, హర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## కాగజ్నగర్ కు చేరుకున్న అమర్ నాథ్ భక్తులు



**ఆసిఫాబాద్ జిల్లా, ప్రజా స్వేచ్ఛ**
కాగజ్ నగర్ పట్టణంకు చెందిన శివభక్తులు అతుల్ గోయిల్ గత 25 సంవత్సరాలుగా అమర్ నాథ్ యాత్రకు వెళ్ళి వస్తున్నారు. హైదరాబాదు, బెల్లంపలి, కాగజ్నగర్కు చెందిన పది మంది ఈనెల 1న బయలుదేరిన అతుల్ గోయిల్ టీం సభ్యులు అమర్నాథున్ని దర్శించుకుని బుధవారం ట్రైనులో కాగజ్నగర్కు చేరుకున్నారు. కాగజ్నగర్ నుండి ధర్మారావు అమర్నాధ్ యాత్రకు వెళ్ళారు. వారికి రైల్వే స్టేషన్లో పునీత్ గోయిల్, హార్దిక్ గోయిల్ స్వాగతం పలికారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి



**ఆసిఫాబాద్ జిల్లా, ప్రజా స్వేచ్ఛ**
ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతంలో మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఎంపీపీ మల్లికార్జున్ అన్నారు. జిల్లా కేంద్రంలోని చిర్రకుంట గ్రామంలోని నర్సరీలో పెంచిన మొక్కలను గ్రామస్తులకు పంపిణీ చేశారు. మానవ మానగడకు చెట్లు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు

# ప్రైవేటీకరణను నిలిపివేయాలి



**ఆసిఫాబాద్ జిల్లా, 10జూలై ప్రజా స్వేచ్ఛ**

ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలని కోరుతూ సీ.ఐ.టీ.యూ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీ.ఐ.టీ.యూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ మాట్లాడుతూ సింగరేణి బొగ్గు గనుల వేలం నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల ర్యాలీ



**ఆసిఫాబాద్ జిల్లా, ప్రజా స్వేచ్ఛ**

తిర్యాని మండలంలో కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడి, ఆశా కార్యకర్తలు వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇంఛార్జ్ తహసీల్దార్ వంశీకృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# సమర్థవంతమైన సేవలను అందించాలి



**ఆసిఫాబాద్ జిల్లా, ప్రజా స్వేచ్ఛ**

జిల్లా కేంద్రం లోని సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి ప్రజలకు సమర్థవంతమైన సేవలను అందించే విధంగా పోలీసులు కృషి చేయాలని ఎస్పీ శ్రీనివాసరావు సూచించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేర విచారణ మరింత సమర్థవంతంగా చేయడంతో పాటు పెండింగ్లో ఉన్న కేసులపై ప్రత్యేక శ్రద్ధ వహించి పరిష్కరించాలని సూచించారు.

# మహిళ కానిస్టేబుల్ కి సన్మానం



**ఆసిఫాబాద్ జిల్లా, ప్రజా స్వేచ్ఛ**

గత నెల 15 నుంచి 20 వరకు తమిళనాడులో జరిగిన ఆల్ ఇండియా పోలీస్ స్పెషల్ షూటింగ్ కాంపిటీషన్–2024లో పోలీస్ స్టేషన్కు చెందిన మహిళ కానిస్టేబుల్ బి.స్రవంతి తెలంగాణ పోలీస్ తరఫున ఏడవ ర్యాంక్ సాధించింది. దీంతో అద్భుత ప్రతిభ కనబరిచిన స్రవంతిని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు.

# ట్యాబ్లు అందజేత




**ఆసిఫాబాద్ జిల్లా,10జూలై ప్రజా స్వేచ్ఛ**

జిల్లా కేంద్రంలోని ఐసీడీఎస్ ఆధ్వర్యంలో టీచర్లకు నిర్వహించిన శిక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దీత్రే సందర్శించారు. అంగన్వాడీ టీచర్లకు జాతీయ నూతన విద్యా విధానం పాఠ్యప్రణాళిక పై ఇస్తున్న శిక్షణను ఆయన పరిశీలించారు. అనంతరం అంగన్వాడీ టీచర్లకు ట్యాబ్లను అందజేశారు.

# పోడు భూములను స్వాధీనం చేసుకోవడం ఫారెస్ట్ అధికారులు మానుకోవాలి





**-సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు**

**ఆసిఫాబాద్ జిల్లా, 10జూలై ప్రజా స్వేచ్ఛ**

కాగజ్ నగర్ మండలంలోని కడంబా శివారులో గల పోడు భూముల్లో గత రెండు రోజులుగా ప్లాంటేషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నారనే విషయం తెలుసుకొని పోడు రైతులతో కలిసి పోడు భూములను సందర్శించిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసు బలగాలను వెంటపెట్టుకొని ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యంగా పోడు భూములను స్వాధీనం చేసుకుంటున్నారని, చెట్లను నాటుతున్నారని, ఇది ప్రభుత్వ విధానానికి వ్యతిరేకమని, ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీకి వ్యతిరేకంగా ఫారెస్ట్ అధికారులు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి గారే కొత్తగా ఈ సంవత్సరం పోడు భూములను స్వాధీనం చేసుకునేది లేదని తెలియజేసినా, ఇక్కడ కడంబాలో మాత్రం పోడు భూములను స్వాధీనం చేసుకొని చెట్లు నాటడం దారుణమని తెలిపారు. పోడు రైతులు జీవనాధారం కోల్పోయి దిక్కు తోచని స్థితిలో ఉన్నారని, మానవతా దృక్పథంతో పోడు భూములను స్వాధీనం చేసుకోవడం నిలిపివేయాలని డిమాండ్ చేశారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఇలాగే పోడు రైతులపై నిర్బంధకాండ చేసిందని, ఈ ప్రభుత్వానికి కూడా ఇదే గతి పడుతుందని హెచ్చరించారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా పోడు రైతుల ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి చేస్తామని, పోడు రైతుల గోసను అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వానికి వినిపిస్తామని తెలిపారు. వెంటనే ఇటువంటి కవ్వింపు చర్యలు మానుకోకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోట భీమయ్య, సాంబయ్య, బూరం రాజు, ధోతుల శ్రీనివాస్, మల్లబోయిన జనార్ధన్, గజ్జి ప్రసాద్, శేఖర్, కోట కోటేష్, మహేష్ ఠాకూర్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# సమస్యలను క్షేత్ర స్థాయిలో గుర్తించి ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందంచాలి.

**-రాబోయే వర్షాల పట్ల జాగ్రత్తగా ఉంటూ ప్రజలను అప్రమత్తం చేయాలి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, అక్రమ వ్యాపారాలు పై నిఘా ఉంచాలి.**

**-నూతన చట్టాల పట్ల ప్రతి ఒక్కరికి పూర్తి అవగాహన కలిగి ఉండాలి.**

**-క్రైమ్ మీటింగ్ సమావేశంలో జిల్లా ఎస్పీ శ్రీ డివి శ్రీనివాసరావు ఐపిఎస్**





**ఆసిఫాబాద్ జిల్లా ప్రజా స్వేచ్ఛ**

జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన నెలవారి నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ, నేర విచారణ మరింత సమర్థవంతంగా చేయడంతో పాటు చాలా రోజుల నుండి పెండింగ్లో ఉన్న కేసులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ వాటిని త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని వాటిని సత్వరం పరిష్కరించే విధంగా పోలీస్ అధికారులంతా పని చేయాలని ఇప్పటివరకు నమోదైన కేసులలో నాన్ గ్రేవ్ కేసులు, గ్రీవ్ కేసుల విషయంలో తీసుకోవలసిన చర్యలు గురించి అధికారులకు వివరించారు, దొంగతనాల నివారణకు రాత్రిపూట పెట్రోలింగ్ వ్యవస్థను, నిఘా వ్యవస్థను పటిష్ట పరచాలి అని తెలిపారు, దొంగతనాల నివారణకు ప్రతి సర్కిల్ పరిధిలో ఒక స్పెషల్ టీం ను నియమించి వాటి నివారణకు కృషి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించాలని, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే ప్రాంతాల పై నిఘా ఉంచాలని వారి పై కేస్ లు నమోదు చేయాలని అన్నారు. ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు వారు జారీచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలుపరచడానికి అధికారులు అందరూ కృషి చేయాలని సూచించారు. రాబోయే వర్షాల దృశ్య జిల్లాలో లోతట్టు ప్రాంతాలు మరియు వరద ముప్పుకు గురయ్యే ప్రాంతాలకు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ వారిని సురక్షిత ప్రదేశాలకు తరలించాలి, అదేవిధంగా పొంగుతున్న బ్రిడ్జిలు కానీ చెరువుల దగ్గర బందోబస్తు ఏర్పాటు చేయాలి. రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులతో కలిసి ప్రమాదాలు ఎక్కువగా జరుగు ప్రదేశాలను గుర్తించి వాటి నివారణకు సూచి బోర్డ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. అమాయక ప్రజల వద్ద నుండి భూములు కబ్జా చేయడంతో పాటు బెదిరించడం, భూముల నకిలీ పత్రాలు సృష్టించి బలవంతపు వసూళ్లకు పాల్పడటం, వివాదాస్పద భూముల విషయంలో జోక్యం చేసుకొని సెటిల్ చేస్తానని తన పేరున రిజిస్ట్రేషన్లు చేయించుకోవడం, ఇరు వర్గాల నుండి డబ్బులు వసూలు చేసే వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు, జిల్లాలో ఉన్న నకిలీ ఏజెంట్లను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం తో పాటు బైండోవర్ చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. రాబోవు రోజులో కురిసే వర్షాల దృష్ట్యా ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ప్రణాళికా బద్దంగాపని చేయాలని అన్నారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్య పర్చాలని సూచించారు. జిల్లాల, రాష్ట్ర సరిహద్దుల నుండి వచ్చే గంజాయి సరఫరా చేసే మూలాలను, కీలక వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి అక్రమ రవాణా పకడ్బందీగా నియంత్రించాలన్నారు. అక్రమ కార్యకలాపాలు అయిన గుట్కా, ఇసుక అక్రమ రవాణా, పేకాట, గుడుంబా, రైస్, వాటి పై నిఘా ఉంచి దాడులు నిర్వహించి అరెస్ట్ చేయాలని సూచించారు. ఈ యొక్క సమావేశంలో అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు, ఆసిఫాబాద్ డిఎస్పీ సదయ్య, కాగజ్నగర్ డిఎస్పి కరుణాకర్, మరియు DCRB, SB CCS , ఇన్స్పెక్టర్లు మరియు జిల్లాలో వివిధ సర్కిల్ వారిగా ఇన్స్పెక్టర్లు మరియు ఎస్.ఐ లు, DCRB , ఐటీ కోర్ సిబ్బంది, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

# అసిఫాబాద్ జిల్లాలో రాయ్ సెంటర్లలో NatIonal Human Rights Justice వీశీజవఎవత్ జిల్లా కమిటీ సభ్యులు పరిచయ కార్యక్రమం

**ఆసిఫాబాద్ జిల్లా, 10జూలైప్రజా స్వేచ్ఛ**

కోమురం భీమ్ అసిఫాబాద్ జిల్లాలో రాయ్ సెంటర్లలో NatIonal Human Rights Justice Movement% జిల్లా కమిటీ సభ్యులు పరిచయ కార్యక్రమం విదులు బాధ్యతలు,కార్యచరణ హుమనరిట్స్ కమిటీ గురుంచి అవగాహనా జిల్లాకమిటిని పూర్తి చేయడం మరియు అన్ని మండలాల్లో కమిటీలు వేయడం కోసం మాట్లడడం జరిగింది.ఈ విషయాల పైన కొమురమ్ భీమ్ అసిఫాబాద్ జిల్లా ప్రెసిడెంట్ ప్రజల హక్కులకు ఎలాంటి భంగము వాటిల్లిన హ్యూమన్ రైట్స్ జస్టిస్ మూవెంట్ ప్రజలకు అండగా ఉంటూ ఏలాంటి సంఘ విదేహాగా చరియలు జరగకుండా చూస్తామని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమలో కొమురమ్ భీమ్




అసిఫాబాద్ జిల్లా కమిటీ ప్రెసిడెంట్ మల్లపెల్లి రాజనర్సయ్య,వైస్ ప్రెసిడెంట్ పస్తం ఆంజనేయులు,జనరల్ సెక్రటరీ వెంకటేష్ గాడిపల్లి, మహిళ సెల్ ప్రెసిడెంట్ కవిత ,సెక్రటరీ మారుతి,జాయింట్ సెక్రటరీ వెంకటేష్. జాయింట్ సెక్రటరీ మొండి,జయింట్ సెక్రటరీ వెంకటేష్ లు పాల్గొన్నారు.

# కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి

**-సిఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా...ఆర్డీఓ కు వినతి**



ప్రజా స్వేచ్ఛ /మిర్యాలగూడ ప్రతినిధి
కార్మికులకు కనిస వేతన 26వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డా.మల్లు గౌతమ్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం సిఐటియూ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డిఓ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు కొత్త కార్మికుల చట్టాలను రద్దు చేయాలన్నారు. బొగ్గు బ్లాక్ లను వేల%శీ% వేయడాన్ని ఉపసంహరించుకోవాలని సింగరేణికి నేరుగా గనులు కేటాయించాలని కోరారు. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయా రంగాలలో పనిచేస్తున్న ఉద్యోగులను కార్మికులుగా గుర్తించి కనీస వేతన%శీ% అమలు చేయాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలన్నారు. నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు సమాన పనికి సమాన వేతనం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జీవో ఐదును సవరించాలన్నారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచి ఇవ్వాలని కోరారు. మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని అప్పటివరకు ఏపీలో మాదిరిగా సమాన వేతనం ఇవ్వాలని కోరారు. సంక్షోభంలో ఉన్న పవర్ లూమ్, చేనేత పరిశ్రమలను ఆదుకోవాలని అన్నారు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం హయ్యర్ పెన్షన్ ఇవ్వాలని కొత్త పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటీయూ నాయకులు పి సత్యనారాయణ రావు,లక్ష్మీనారాయణ, భవాండ్ల పాండు, హమాలీ నాయకులు జన్నయ్య వల్లభరావు, గాలయ్య, జోసెఫ్ టౌన్ కమిటి సభ్యులు పల్లాభిక్షం, రామారావు, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మందరాజు, గోవర్ధన్, భవన నిర్మాణ కార్మికుడు బొంగరాల వెంకటయ్య, హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు జన్నయ్య, క్లాత్ మర్చంట్ వర్కర్స్ యూనియన్ నాయకులు దేవయ్య పాల్గొన్నారు.

## పద్మశ్రీ పురస్కార గ్రహీతలకు సీఎం రేవంత్ చెక్కుల పంపిణీ

**- సీఎం చేతుల మీదుగా అందుకున్న కూరెళ్ల విఠలాచార్య**



రామన్నపేట, జూలై ప్రజా స్వేచ్ఛ
పద్మశ్రీ పురస్కార గ్రహీతలు ఒక్కొక్కరికి రూ.25 లక్షల చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందించారు. పద్మశ్రీ పురస్కార గ్రహీతలల్లో యాదాద్రి జిల్లా రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన కూరేళ్ల విఠలాచార్య బుధవారం అందుకున్నారు. అదేవిధంగా ఇతర గ్రహీతలు గడ్డం సమ్మయ్య, దాసరి కొండప్ప, వేలు ఆనందచారి, కేతావత్ సోంలాల్, ఉమా మహేశ్వరిలు తెలంగాణ సచివాలయంలో సీఎం చేతుల మీదుగా చెక్కులను అందుకున్నారు. పురస్కార గ్రహీతలు సీఎంకి కృతజ్ఞతలు తెలిపారు.

## వన మహోత్సవ లక్ష్యాలను పూర్తి చేయాలి




ఆసిఫాబాద్ జిల్లా,ప్రజా స్వేచ్ఛ )
రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవ కార్యక్రమాన్ని జిల్లాలో 100% పూర్తిచేసేలా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో వనమహోత్సవ కార్యక్రమంపై ఎంపీడీవో, ఎంపీవో, ఎస్ఆర్వో శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమన్వయంతో లక్ష్యాలను పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు

## మహిళలకు చట్టాల పైన అవగాహన సదస్సు



ఆసిఫాబాద్ జిల్లా, ప్రజా స్వేచ్ఛ
జిల్లా ఎస్పీ శ్రీ డివి.శ్రీనివాస్ రావు ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు శ్రీ . ప్రభాకర్ రావు అడిషనల్ ఎస్పీ గారి పర్యవేక్షణలో అసిఫాబాద్ డివిజన్ పరిధిలో జడ్పీఎస్ఎస్ అసిఫాబాద్ బాలికల పాఠశాల లో విద్యార్థిని విద్యార్థులకు డివిజన్ షీ టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం హెడ్ కానిస్టేబుల్ సునీత గారు మాట్లాడుతూ, మహిళలపై హింస , ఈవ్టీజింగ్ , సైబర్ క్రైమ్ లకు ఎవరైనా గురి అయినట్లయితే వెంటనే షీటీం ను సంప్రదించాలని సూచించారు. ముఖ్యంగా సామాజిక మాధ్యమాల అయినా ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటిని వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు.అదేవిధంగా జిల్లాలోని మహిళలకు రక్షణ కల్పించడం కోసమే షీ టీంలు పనిచేస్తున్నాయని, అలాగే ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలని పేర్కొన్నారు. షీ టీం ఆసిఫాబాద్ ఫోన్ నంబర్ 8712670564 కు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ మరియు సిబ్బంది షీ టీం సభ్యులు పాల్గొన్నారు.

## స్విగ్గీ డెలివరీ బాయ్ నుండి ఎం.డి.ఎం.ఏ డ్రగ్ ను పట్టుకున్న సైబరాబాద్ ఎస్.ఓ.టి.పోలీసులు





శంషాబాద్,10జూలై ప్రజా స్వేచ్ఛ
బెంగళూర్ లో స్విగీ బాయ్ గా పనిచేస్తున్న మురళీధరన్ అనే వ్యక్తి హైదరాబాద్ లో ఎం.డి.ఎం.ఏ (మత్తు పదార్థం) అమ్మడానికి వచ్చి శంషాబాద్ లోని ఆర్.జి.ఐ. పోలీస్ స్టేషన్ పరిధి లో అనుమానాస్పదంగా తచ్చాడుతుండగా సైబరాబాద్ ఎస్. ఓ.టి పోలీసులు మరియు ఆర్.జి. ఐ పోలీసులు పట్టుకుని సోదా చేయగా ప్యాంటు ఇన్నర్ జేబులో 11 గ్రాముల ఎం.డి.ఎం.ఏ మతుపదార్థం లభించినట్లు సమాచారం. ఆర్.జి. ఐ పోలీసులు కేసు నమోదు చేసుకొని లోతుగా విచారిస్తున్నట్లు తెలుస్తుంది.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు కనీస వేతనాలు చెల్లించడంలో విఫలం

**- సి.ఐ.టి.యు జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ వెలిశాల క్రిష్ణమాచారి**



**ఆసిఫాబాద్ జిల్లా** ప్రజా స్వేచ్ఛ **10 జూలై:** సిర్పూర్ టౌన్ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద కార్మికుల యూనియన్ సి.ఐ.టి.యు ఆధ్వర్యంలోని ధర్నా నిర్వహించి తహశీల్దార్ ఆర్ శ్రీనివాస్ గారికి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగింది ఈ ధర్నాలో పాల్గొన్న సి.ఐ.టి.యు జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ వెలిశాల క్రిష్ణమాచారి మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చి ప్రైవేటికరణ విధానాలను వేగవంతంగా అమలు చేయుటకు పూనుకున్నదని కార్పోరేట్ మతోన్మాదుకు లాభాలు కట్ట బెట్టేందుకు నిశ్చయంగా ఉంది, కాబట్టి కేంద్ర బీజేపీ విధానాలను నివారించి కార్మిక హక్కులను కాపాడేందుకు దేశ వ్యాప్తంగా కార్మిక పోరాటాలను ఉదృతం చేయాలని సిఐటియు అఖిల భారత కమిటీ నిర్ణయం మేరకు దేశ వ్యాప్తంగా 2024 జూలై 10, న కార్మికుల కోర్కెల దినం పాటించాలని కుమురం భీం ఆసిఫాబాద్ సి.ఐ.టి.యు జిల్లా కమిటీ కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేస్తోందని ఆయన అన్నారు అదేవిదంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలి. ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలి, నేషనల్ మానిటైజేషన్ పైప్లైన్లోని రద్దు చేయాలి, బొగ్గు బ్లాకులను వేలం వెయ్యడాన్ని నిలుపుదల చేయాలి, సింగరేణికి నేరుగా గనులుకేటాయించాలి కార్మికులందరికీ కనీస వేతనం రూ.26,000/-లు నిర్ణయించాలి. సమాన పనికి -సమాన వేతనం ఇవ్వాలి, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి, 73 షెడ్యూల్డ్ పరిశ్రమల జీఓలను సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలి. ఆశా వర్కర్లకు పరీక్షలు రద్దు చేయాలి. కనీస వేతనం అమలు చేయాలి. అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్న భోజనం, ఐకెపి విఓఏ, వైద్య, ఆరోగ్య రంగంతో పాటు వివిధ స్కీమ్లలో పనిచేస్తున్న స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించి, చట్టాలు అమలు చేయాలి. జీఓ నెం.5ని సవరించాలి. మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి. గ్రామ పంచాయితీ కార్మికులకు వేతనాలు పెంచాలి. మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి. ఆలోపు ఆంధ్రప్రదేశ్ లో చెల్లిస్తున్నట్లుగా వారితో సమానంగా వేతనాలు ఇవ్వాలి. ఈపిఎఫ్ చెల్లింపులో జాప్యం చేసిన వారికి జరిమానాలను తగ్గించడాన్ని ఉపసంహరించుకోవాలి, సంక్షోభంలో ఉన్న పవర్లూమ్, చేనేత పరిశ్రమలను ఆదుకోవాలి. కార్మికుల ఆత్మహత్యలను నివారించాలి. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కార్మికులకు హయ్యర్ పెన్షన్ చెల్లించాలి. 14, కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలి. ఈపిఎస్ పెన్షన్ దారులకు కనీస పెన్షన్ రూ.9,000/- లకు తగ్గకుండా చెల్లించాలి. భవన నిర్మాణ కార్మికుల గడువు ముగిసిన వెల్ఫేర్ కార్డులను రెన్యువల్ చేయాలి, కొత్తవారిని బోర్డులో నమోదు చేయాలి, హమాలీ, ట్రాన్స్పోర్ట్ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి. హిట్ %ఙ% రన్ చట్టాన్ని రద్దు చేయాలి, పశుమిత్రలను కార్మికులుగా గుర్తించాలి. పనికి తగ్గ పారితోషికం ఇవ్వాలి, గుర్తింపు కార్డులు ఇవ్వాలి. బీడీ కార్మికులందరికీ ఎలాంటి షరతులు లేకుండా జీవన భృతి ఇవ్వాలి. కోస్టా చట్టాన్ని రద్దు చేయాలి, సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులకు కోలిండియా వేతనాలను అమలు చేయాలి. ఆర్ టిసి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను చెల్లించాలి. విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిజన్స్ నందర్నీ అర్హతలను బట్టి ప్రమోషన్స్ ఇవ్వాలి. తెలంగాణ మీ-సేవా ఉద్యోగులకు జీఓ నెం. 60 ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలి, మెడికల్ %ఙ% సేల్స్ రిప్రజెంటేటివ్స్కు స్టాటూటరీ వర్కింగ్ రూల్స్ ని రూపొందించాలి వీటితో పాటు ఇతర డిమాండ్లను పరిష్కరించాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు ఉమాదేవి, కార్యదర్శి విమల, కోశాధికారి అర్చన నాయకులు సరస్వతి, వనమాల హేమాలత, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు కవిత నిర్మల, వనితా లక్ష్మీ శ్యామల, మరియు ఇతరులు పాల్గొన్నారు.

## 'ఎవరికి ఆపదొచ్చినా ముందుంటా'

**– మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి**
**–బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం**



రామన్నపేట, జులై 11 ప్రజా స్వేచ్ఛ
రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలోని నిరుపేదలకు మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ఎడ్ల మహేందర్ రెడ్డి అండగా నిలుస్తున్నారు. పలు సందర్భాల్లో ఆర్థిక సాయం చేస్తూ ఆపదలో తానున్నాని భరోసా ఇస్తున్నారు. గ్రామానికి చెందిన బలికే నరసమ్మ మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకొని నరసమ్మ కుటుంబానికి రూ.5000 ఆర్థిక సాయాన్ని తండ్రి ఎడ్ల సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా బుధవారం అందజేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎవరికి ఆపదొచ్చినా ముందుంటానని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పిట్ట మహేందర్ రెడ్డి, వరికుప్పల కాశీరాం, తలారి నరసింహ, మంగ శ్రీశైలం, బలికే నరసింహ, మంగ శ్రీనివాస్, కందాల రాములు, ఠాకూర్ రమేష్ సింగ్, పాశం దీక్షిత్ రెడ్డి, బలికే లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో మొక్కులు చెల్లించుకున్న గుఱ్ఱం కేశవులు దంపతులు



ప్రజా స్వేచ్ఛ ఆమనగల్లు
ఆమనగల్లు :పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి భారీ మెజారిటీతో గెలవడంతో ఆమనగల్లు మాజీ సర్పంచ్ గుర్రం కరుణశ్రీ,కేశవులు దంపతులు బుధవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనం సమయంలో తిరుమల శ్రీవారిని దర్శించుకుని గుర్రం కేశవులు దంపతులు మొక్కులు చెల్లించుకున్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజలంతా సంతోషంగా ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురవాలని, ఆమనగల్లు మండలం అభివృద్ధిలో దూసుకుపోవాలని కోరుకున్నట్లు వారు తెలిపారు.

## బిజినెస్

# జియో కస్టమర్ల కోసం కొత్త 'ట్రూ అన్‌లిమిటెడ్ అప్‌గ్రేడ్' యాడ్-ఆన్ ప్లాన్స్

## హారియర్, సఫారీ ధరలు తగ్గించిన టాటా

**-రూ.1.40 లక్షల వరకు ప్రయోజనాలు కల్పించిన సంస్థ**



దేశీయ రోడ్లపై 20 లక్షల యూనిట్ల ఎస్‌యూవీ వాహనాలను విక్రయించింది. ఈ సందర్భంగా కొత్తగా ఎస్‌యూవీలను కొనుగోలు చేసేవారికి ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నట్లు ప్రకటించింది.
కింగ్స్ ఆఫ్ ఎస్‌యూవీ' పేరుతో ప్రకటించిన ఈ ఆఫర్ కింద సఫారీ, హారియర్, నెక్సాన్, పంచ్ వాహనాలపై రూ.1.40 లక్షల వరకు ఆర్థిక ప్రయోజనాలు పొందవచ్చునని కంపెనీ సూచించింది. దీంట్లోభాగంగా హారియర్ ప్రారంభ ధరను రూ.14.99 లక్షలకు దించిన సంస్థ..సఫారీ ధరను కూడా రూ.15.49 లక్షలకు తగ్గించింది. దీంతోపాటు ఎలక్ట్రిక్ వాహనమైన నెక్సాన్‌పై రూ.1.3 లక్షల వరకు తగ్గించింది. ఈ ఆఫర్లు ఈ నెల 31 వరకు అందుబాటులో ఉండనున్నాయి.

### మారుతి వ్యారెంటీ పెంపు

మారుతి సుజుకీ కస్టమర్ల బాటపట్టింది. ఇప్పటికే కార్లను కొనుగోలు చేసిన వారికి రెండేండ్లు లేదా 40 వేల కిలోమీటర్ల వ్యారెంటీ గడువును మూడేండ్లు లేదా లక్ష కిలోమీటర్ల వరకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నది. కొత్త కారును కొనుగోలు చేసిన వారు మూడేండ్ల వరకు ఎలాంటి భారం వేయకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ వ్యారెంటీ గడువును పెంచినట్లు, దీనిని కూడా ఆరేండ్ల వరకు పెంచుకునే అవకాశం కూడా ఉంటుందని ఎంఎస్ఐఎల్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ అధికారి పార్థో బెనర్జీ తెలిపారు. ఇందుకోసం పలు ప్యాకేజీలను ప్రవేశపెట్టినట్లు చెప్పారు. వీటిలో ప్లాటినం ప్యాకేజీ కింద వ్యారెంటీని నాలుగేండ్లు లేదా 1.20 లక్షల కిలోమీటర్లు, రాయల్ ప్లాటినం ప్యాకేజీ కింద ఐదేండ్లు లేదా 1.40 లక్షల కిలోమీటర్లు, సాలిటైర్ ప్యాకేజీ కింద ఆరేండ్లు లేదా 1.60 లక్షల కిలోమీటర్ల ప్యాకేజీల్లో ఏదైనా ఎంచుకునే అవకాశం కస్టమర్‌కు ఉంటుందన్నారు.

ఇటీవలి రిలయన్స్ జియో టారిఫ్ పెంపు తర్వాత ప్రీపెయిడ్ వినియోగదారుల కోసం అత్యంత ప్రజాదరణ పొందిన కొన్ని సరసమైన ప్లాన్‌లను తొలగించిన విషయం తెలిసిందే. అయితే మూడు కొత్త 'ట్రూ అన్‌లిమిటెడ్ అప్‌గ్రేడ్' యాడ్-ఆన్ ప్లాన్‌లను నిశ్శబ్దంగా ప్రవేశపెట్టడంతో టెల్కో ఈ సమస్యను పరిష్కరించింది. మూడు కొత్త ప్రీపెయిడ్ ప్లాన్‌లు ప్రస్తుతం వాడుకలో ఉన్న ప్లాన్‌కి యాడ్-ఆన్‌గా ఉంటాయి. వినియోగదారు 5G అనుకూల పరికరాన్ని కలిగి ఉంటే కొత్త ప్లాన్‌లు అపరిమిత 5 G కనెక్టివిటీని అందిస్తాయి. అయితే, Jio True 5G నెట్‌వర్క్‌కి కనెక్ట్ చేసినప్పుడు మాత్రమే అపరిమిత 5 G డేటా అందుబాటులో ఉంటుంది. అలాగే ఫోన్ తప్పనిసరిగా 5 G కి మద్దతు ఇవ్వాలి.నెట్‌వర్క్ 4 G కి మారినట్లయితే, ప్లాన్‌లు పరిమిత డేటాను అందిస్తాయి. 1. రూ.151 ప్లాన్:
4G డేటా: అధిక వేగంతో 9 GB 5G డేటా: అధిక వేగంతో అపరిమితంగా (Jio True 5G నెట్‌వర్క్‌లో 5G-మద్దతు ఉన్న ఫోన్‌ల కోసం)
2. రూ.101 ప్లాన్: 4 G డేటా: అధిక వేగంతో 69



GB 5Gడేటా: అధిక వేగంతో అపరిమితంగా ( Jio True 5G నెట్‌వర్క్‌లో 5 G -మద్దతు ఉన్న ఫోన్‌లకు) 3. రూ.51 ప్లాన్: 4G డేటా: అధిక వేగంతో 39 GB 5G డేటా: అధిక వేగంతో అపరిమితంగా ( Jio True 5G నెట్‌వర్క్‌లో 5 G -మద్దతు ఉన్న ఫోన్‌ల కోసం) అపరిమిత 5Gని అందించే రూ. 1559 ప్లాన్, రూ. 359 ప్లాన్ వంటి కొన్ని సరసమైన ప్రీపెయిడ్ ప్లాన్‌లలో తొలగించిన తర్వాత చాలా మంది X లో భాగస్వామ్యం చేస్తున్నారనే ఫిర్యాదులను

కొత్త ప్లాన్‌లు పరిష్కరిస్తాయి. ఈ ప్లాన్‌లు కాకుండా, 2Gరోజు లేదా అంతకంటే ఎక్కువ ప్రీపెయిడ్ ప్లాన్‌లను కలిగి ఉన్న వినియోగదారులు మాత్రమే అపరిమిత 5 G డేటాకు అర్హులు. రోజుకు లేదా అంతకంటే తక్కువ డేటాను అందించే ఏదైనా డేటా ప్యాక్ పరిమితిని ఖచ్చితంగా పాటించాలి. రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా ఇటీవల అన్ని ప్రీపెయిడ్, పోస్ట్‌పెయిడ్, డేటా-ఆన్ ప్లాన్‌లపై టారిఫ్‌లను పెంచాయి. ప్లాన్లను 25 శాతం వరకు పెంచారు. వార్షిక ప్లాన్లలో అత్యధిక ధర వ్యత్యాసం చూడవచ్చు. రూ.2,999 విలువైన డేటా ప్యాక్‌లను రూ.3,599కి పెంచారు. ధరల పెంపు చాలా మంది టెలికాం వినియోగదారులలో అసంతృప్తికి దారితీసింది. ఇది BoycottJio అంటూ పోస్టులు పెడుతున్నారు.. కొంతమంది వినియోగదారులు బీఎస్ఎన్ఎల్‌కు మారుతున్నట్లు తెలుస్తోంది.

## అనంత అంబానీ మామ ఏం చేస్తాడో తెలుసా? వీరి సంపద ఎంతో తెలిస్తే..

ఆసియాలోనే అత్యంత సంపన్నుడు ముఖేష్ అంబానీ ఇంట్లో షెహనాయ్ వాయించేందుకు మరికొన్ని రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. జూలై 12, 2024న, అతని చిన్న కుమారుడు అనంత్ అంబానీ తన కాబోయే భార్య రాధిక మర్చంట్‌తో వివాహం చేసుకోబోతున్నాడు. మామేరు, సంగీత్ తర్వాత అంబానీ కుటుంబంలో సోమవారం నుంచి మెహందీ, హల్దీ వేడుకలు ప్రారంభమయ్యాయి. అనంత అంబానీ భార్య రాధికా మర్చంట్ కూడా ధనవంతుల కంటే తక్కువేం కాదు. ఆమె తండ్రికి హెల్త్ కేర్ రంగంలో ఆయనకు పెద్ద పేరు ఉంది. రాధిక తండ్రి ఏం చేస్తారో




తెలుసుకుందాం%ా ముఖేష్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ, హెల్త్‌కేర్ కంపెనీని నడుపుతున్న వీరేన్ మర్చంట్ కుమార్తె రాధిక మర్చంటిని పెళ్లి చేసుకోబోతున్నారు. అంబానీకి మూడో అసోసియేట్‌గా మారబోతున్న వీరేన్ మర్చంట్ సంపదలో కూడా ముందున్నాడు. హెల్త్‌కేర్ కంపెనీ ఎన్‌కోర్‌కి సీఈఓగా ఉన్నాడు. నివేదికల ప్రకారం.. ఈ రూ.2000 కోట్ల విలువగల కంపెనీని నడుపుతున్న రాధిక తండ్రి మొత్తం నికర విలువ రూ.755 కోట్లు. అంబానీ కుటుంబానికి కోడలు కాబోతున్న రాధిక మర్చంట్ కూడా తన తండ్రి వ్యాపారంలో సహాయం చేస్తుంది.

### ఇషా అంబానీ మామగారు అజయ్ పిరమల్

ఒఇషా అంబానీ మామగారికి కూడా అపారమైన సంపద ఉంది. ఇషా మామ అజయ్ పిరమల్ అతని పిరమల్ గ్రూప్ దేశంలోని అతిపెద్ద కార్పొరేట్ గ్రూపులలో చేర్చబడింది.

# టీమిండియా హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్.. వెలువడిన అధికారిక ప్రకటన

భారత జాతీయ క్రికెట్ జట్టు తదుపరి హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ నియమితులయ్యారు. ఈ మేరకు బీసీసీఐ నిర్ణయం తీసుకుంది. ఈ విషయాన్ని బీసీసీఐ సెక్రటరీ జై షా ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ప్రకటించారు. టీ20 వరల్డ్ కప్‌ను టీమిండియా కైవసం చేసుకున్న తర్వాత జట్టు హెడ్ కోచ్ బాధ్యతల నుంచి రాహుల్ ద్రావిడ్ తప్పుకోగా.. ఇప్పుడు ఆ స్థానంలో గౌతమ్ గంభీర్ రానున్నారు. ఇక, కొద్ది రోజులుగా గౌతమ్ గంభీర్ భారత జాతీయ క్రికెట్ జట్టు తదుపరి హెడ్ కోచ్‌గా నియమితులు కానున్నారనే ప్రచారం సాగుతున్న సంగతి తెలిసిందే. ఇక, రాహుల్ ద్రావిడ్ రెండున్నరేళ్ల పాటు టీమిండియా హెచ్ కోచ్‌గా ఉన్నారు. ఈ సమయంలో భారత జట్టు 2023 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్, క్రికెట్ వన్డే వరల్డ్ కప్ ఫైనల్స్‌కు చేరుకోవడంతో పాటు 2024 టీ20 ప్రపంచ కప్‌ను గెలుచుకోవడం ద్వారా కొత్త శిఖరాలను తాకింది. రాహుల్ ద్రావిడ్ ప్లేస్‌లోకి వస్తున్న గంభీర్ సారథ్యంలోనే ఈ నెలాఖరులో టీమిండియా శ్రీలంక పర్యటకు వెళ్లనుంది. గంభీర్ టీమిండియా కోసం ఆడిన అత్యుత్తమ ఓపెనింగ్ బ్యాటర్లలో ఒకరు. 2007 టీ20 ప్రపంచ కప్, 2011



వరల్డ్ కప్ గెలుచుకున్న జట్టులో భాగంగా ఉన్నారు. గంభీర్ ఈ రెండు టోర్నీల ఫైనల్స్‌లలో అద్భుతమైన ప్రదర్శన చేశారు. గంభీర్ భారతదేశం తరపున మొత్తం 58 టెస్టు మ్యాచ్‌లు, 147 వన్డేలు, 37 టీ20లు ఆడారు. 6 వన్డే మ్యాచ్‌లకు టీమిండియా కెప్టెన్‌గా కూడా వ్యవహరించారు. గంభీర్.. ఐపీఎల్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ కెప్టెన్‌గా ఉన్న సమయంలోనే ఆ జట్టు 2012,2014 ఐపీఎల్ టైటిల్‌ను సొంతం చేసుకుంది.

"భారత క్రికెట్ జట్టు కొత్త ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్‌ను నేను స్వాగతిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది. ఆధునిక క్రికెట్ వేగంగా అభివృద్ధి చెందింది. గౌతమ్ ఈ మారుతున్న దృశ్యాన్ని దగ్గరగా చూశారు. తన కెరీర్‌లో ఎన్నో కష్టాలను తట్టుకుని వివిధ రోల్స్‌లో రాణించారు. అలాంటి గౌతమ్ గంభీర్ భారత క్రికెట్‌ను ముందుకు నడిపించడానికి అనువైన వ్యక్తి అని నేను విశ్వసిస్తున్నాను" అని జై షా పేర్కొన్నారు. ఇక, భారత క్రికెట్ జట్టు హెడ్ కోచ్‌గా నియమితులైన గౌతమ్ గంభీర్ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. తనను హెడ్ కోచ్‌గా నియమించడంపై సోషల్ మీడియా వేదికగా గౌతమ్ గంభీర్ స్పందించారు. "భారతదేశం నా గుర్తింపు.. నా దేశానికి సేవ చేయడం నా జీవితంలో గొప్ప హక్కు. నేను వేరే పాత్రలో ఉన్నప్పటికీ.. తిరిగి వచ్చినందుకు (టీమిండియాలోకి) గౌరవంగా భావిస్తున్నాను. కానీ నా లక్ష్యం ఎప్పటిలాగే ప్రతి భారతీయుడు గర్వపడేలా చేయడం. భారత క్రికెట్ జట్టు ఆటగాళ్ల భుజాలపై 1.4 బిలియన్ల భారతీయుల కలలు ఉన్నాయి. ఈ కలలను నిజం చేయడానికి నేను నా శక్తి మేరకు ప్రతిదీ చేస్తాను!" అని గంభీర్ పేర్కొన్నారు.

## శ్రీలంక పర్యటనలో భారత కెప్టెన్‌గా రాహుల్

రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ లంక పర్యటనకు దూరంగా ఉండడంతో టీమిండియా కెప్టెన్ అనే విషయంలో ఒక క్లారిటీ వచ్చింది. భారత భారత జట్టు హెడ్ కోచ్ గా బీసీసీఐ గౌతమ్ గంభీర్ ను మంగళవారం (జూలై 9) అధికారికంగా ప్రకటించింది. భారత జట్టు సెలక్షన్ కమిటీతో గంభీర్ తొలి సమావేశం ఈ వారం చివర్లో జరగనుంది. రెండు ఫార్మాట్లకు ఇద్దరు వేర్వేరు కెప్టెన్లను ఎంచుకోవాలని గంభీర్ ఆసక్తిగా ఉన్నాడని అర్థమవుతోంది. వన్డే ఫార్మాట్ కు గతంలో భారత్ ను నడిపించిన కేఎల్ రాహుల్ శ్రీలంక టూర్ కు కెప్టెన్ అయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఈ సిరీస్ కు కెప్టెన్ గా పేరు దాదాపుగా ఖరారైనట్టు నివేదికలు చెబుతున్నాయి. రాహుల్ కెప్టెన్సీలో భారత్



2023 చివర్లో దక్షిణాఫ్రికాపై 2-1 తో సిరీస్ గెలిచింది. టీ20 వరల్డ్ కప్ లో రోహిత్ కు డిప్యూటీగా హార్దిక్ పాండ్య ఉన్నాడు. దీంతో పాండ్య పేరు పరిశీలనలో ఉన్నప్పటికీ రాహుల్ వైపే మొగ్గు చూపుతున్నట్టు సమాచారం. భారత్ వేదికగా జరిగిన వన్డే వరల్డ్ కప్ లో గాయపడిన పాండ్య ఇప్పటివరకు వన్డే మ్యాచ్ ఆడలేదు. టీ20 వరల్డ్ కప్ 2024 తర్వాత టీమిండియా ప్రస్తుతం జింబాబ్వే పర్యటనలో ఉంది. సీనియర్లకు రెస్ట్ ఇవ్వడంతో యువ క్రికెటర్లు ఈ సిరీస్ లో సత్తా చాటుతున్నారు. ఈ సిరీస్ తర్వాత మన క్రికెట్ జట్టు శ్రీలంకకు బయలుదేరతారు. ఆగస్టులో సొంతగడ్డపై శ్రీలంకతో జరిగే మూడు వన్డేల సిరీస్‌కు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ , స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ పేస్ గన్ జస్‌ప్రీత్ బుమ్రా దూరంగా ఉండనున్నారు. ఐపీఎల్ నుంచి నిరంతరాయం క్రికెట్ ఆడుతున్న స్టార్ ప్లేయర్లు లాంగ్ బ్రేక్ కావాలని బీసీసీఐని కోరినట్టు తెలుస్తోంది.

## స్పోర్ట్స్

## టీ20 సారథిగా శ్రేయాస్ అయ్యర్ ఎంపికయ్యే అవకాశం??



భారత జట్టు ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్ నియమితులయ్యారు. రాహుల్ ద్రవిడ్ కాంట్రాక్ట్ ముగియడంతో గౌతమ్ గంభీర్‌ను టీమిండియా కోచ్‌గా బీసీసీఐ నియమించింది. గంభీర్ కోచ్ అయిన తర్వాత ఇప్పుడు చాలా పెద్ద సవాళ్లను ఎదుర్కొంటున్నాడు. టీ20లో తదుపరి కెప్టెన్ ఎవరన్నదే అతిపెద్ద సవాలుగా మారింది. టీ20 ఇంటర్నేషనల్ నుంచి రోహిత్ శర్మ రిటైరయ్యాడు. ఇలాంటి పరిస్థితుల్లో ఇప్పుడు అతడి స్థానంలో మరో ఆటగాడిని కెప్టెన్‌గా నియమించాల్సి వస్తుంది. రోహిత్ శర్మ తర్వాత హార్దిక్ పాండ్యా టీ20 కెప్టెన్ రేసులో ముందంజలో ఉన్నాడు. అతను టీ20 ప్రపంచ కప్ 2024 కోసం జట్టుకు వైస్-కెప్టెన్‌గా నియమితుడైన సంగతి తెలిసిందే. అందుకే హార్దిక్ పాండ్యా కెప్టెన్సీకి బలమైన పోటీదారుగా ఉండే అవకాశం ఉంది. అయితే, హార్దిక్ మాత్రమే కాకుండా చాలా మంది ఇతర పోటీదారులు ఉన్నారు. ఈ జాబితాలో రిషబ్ పంత్, శుభమన్ గిల్ కూడా ఉన్నారు. ఇక శుభ్‌మన్ గిల్ గురించి మాట్లాడితే, అతను జింబాబ్వే పర్యటనకు కెప్టెన్‌గా నియమితుడయ్యాడు. అందుకే అతను కూడా ఎంపిక కావొచ్చు. అయితే, హార్దిక్ పాండ్యా మాత్రమే భారత టీ20 జట్టు తదుపరి కెప్టెన్‌గా మారగలడు. దీనికి కారణం తన కెప్టెన్సీలో గుజరాత్ టైటాన్స్‌ను ఐపీఎల్ ఛాంపియన్‌గా చేసి రెండోసారి ఫైనల్స్‌కు తీసుకెళ్లడమే. గతంలో కూడా కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఈ కారణంగా గౌతమ్ గంభీర్ కోచింగ్‌లో కెప్టెన్సీలో పెద్దగా మార్పు వచ్చే అవకాశం లేదు. టీ20 జట్టుకు హార్దిక్ పాండ్యా తదుపరి కెప్టెన్‌గా మారవచ్చు. అయితే, గౌతమ్ గంభీర్ సంచలన నిర్ణయం తీసుకుంటే, టీ20 సారథిగా కోల్‌కతా నైట్ రౌడర్స్‌కు ట్రోఫీ అందించిన శ్రేయాస్ అయ్యర్ లిస్టులో చేరే అవకాశం ఉంది. ఇదే నిజమైతే, గౌతమ్ గంభీర్ భారీ రిస్క్ తీసుకున్నట్లేనని అనిపిస్తుంది. గత కొంతకాలంగా శ్రేయాస్ అయ్యర్ అంతగా ఫాంలో లేదు. ఇలాంటి సమయంలో రిస్క్ తీసుకున్నట్లేనని తెలుస్తోంది.




Printed, published and Owned by Tarigoppula Mahender, Printers Karshak Art Printers,Hyderabad
and Published by office 2-6-376, Jaipuri Colony, Nagole Village, Uppal Mandal, District Ranga Reddy,Post GSI, 500068-Telangana
RNI No. APTEL/2012/46853. E Mail. ID: prajaswecha@gmail.com, Web Site, www.prajaswecha.com cell 9381910611,7989289492